


# నిజం చెప్తాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక






సూర్యాపేట | బుధవారం | 26-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 13 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కడియం శ్రీహరికి దమ్ముంటే రాజీనామా చేసి
# ఉప ఎన్నికలకు రావాలి..

- రేవంత్ రెడ్డిని తరిమి కొడతామని లగచర్ల రైతులు అంటున్నారన్న కేటీఆర్
- కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందనుకుంటే కడియం శ్రీహరి రాజీనామా చేయాలన్న కేటీఆర్
- పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని జోస్యం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి25 స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘనపూర్‌కు చెందిన మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఇటీవల తాను లగచర్లకు వెళ్లానని, వేలాది మంది రైతులు తరలివచ్చారని, రేవంత్ రెడ్డిని తరిమి కొడతామని వారు అంటున్నారని పేర్కొన్నారు. సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనే రేవంత్ రెడ్డికి దిక్కు లేదు, ఇక కడియం శ్రీహరిని ప్రజలు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. నిత్యం నీతులు మాట్లాడే కడియం శ్రీహరికి దమ్ముంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందని ఆయన భావిస్తే రాజీనామా చేయాలని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో తాము సుప్రీంకోర్టుకు వెళ్లామని, పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయామని ప్రజలకు కూడా అర్థమైందని ఆయన అన్నారు. అయినా గాడిదను చూస్తేనే గుర్రం విలువ, చీకటిని చూస్తేనే వెలుతురు విలువ తెలుస్తుందని ఆయన అన్నారు. అలాగే రేవంత్ రెడ్డిని చూశాక కేసీఆర్ అంటే ఏమిటో అర్థమవుతోందని అన్నారు. తెలంగాణలో దోచుకొని ఢిల్లీలో కప్పం కడుతున్నాడని ఆరోపించారు. కొడంగల్‌లోని లగచర్లలో లంబాడ సోదరుల భూములు లాక్కునే ప్రయత్నం చేశారని ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. స్థానిక రైతులు అధికారుల వద్ద నిరసన తెలపడంతో, రేవంత్ రెడ్డి అహం దెబ్బతిని 40 మందిని జైల్లో పెట్టారని ఆయన అన్నారు. తాము న్యాయపోరాటం చేసి రైతులను జైల్ల నుండి విడిపించామని వెల్లడించారు.

## ఈఏపీ సెట్ దరఖాస్తుల
# స్వీకరణ వాయిదా

- నేటి నుండి ప్రారంభం కావాల్సిన దరఖాస్తుల స్వీకరణ వాయిదా
- మార్చి 1వ తేదీ నుండి స్వీకరించనున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ వెల్లడి
- ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి25 ఇంటర్ విద్యార్థులకు అలర్ట్! ఈరోజు సాయంత్రం ప్రారంభం కావాల్సిన ఈఏపీ సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వాయిదా పడింది. ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఈఏపీ సెట్ దరఖాస్తుల స్వీకరణ ఈరోజు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ వాయిదా పడినట్లు ఈఏపీ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మార్చి 1వ తేదీన ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఇటీవల ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేడు సాయంత్రం 4.45 గంటల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావాల్సింది. దరఖాస్తుల స్వీకరణ మార్చి 1న ప్రారంభమవుతుందని, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల నేపథ్యంలో విద్యార్థుల సందేహాల నివృత్తికి జేఎన్టీయూ రెండు హెల్ప్ లైన్‌లను ఏర్పాటు చేసింది. 7416923578 లేదా 7416908215 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ఎస్ఎల్‌బీసీ దేశంలోనే అత్యంత
# క్లిష్టమైన సొరంగం

- సొరంగంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామన్న మంత్రి
- ప్రభుత్వం పరంగా చేయాల్సినదంతా చేస్తున్నామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై రాజకీయాలు చేయలేదన్న మంత్రి

హైదరాబాద్,ఫిబ్రవరి25 దేశంలోనే ఎస్ఎల్‌బీసీ అత్యంత క్లిష్టమైన సొరంగమని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సొరంగంలో చిక్కుకుపోయిన వారి ప్రాణాలను కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ వద్ద జరుగుతున్న సహాయక చర్యలపై ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం పరంగా చేయాల్సిందంతా చేస్తున్నామని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రేపు మరికొందరు నిపుణులు రానున్నారని తెలిపారు. ఎన్జీఆర్ఐ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిపుణులు వస్తున్నట్లు చెప్పారు. ఆర్మీ, నేవీ, జీఎస్ఐ, ఎన్డీఆర్ఎఫ్ సంస్థలకు చెందిన నిపుణులు ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, ఎల్ అండ్ టీ, నవయుగ తదితర సంస్థల నిపుణులు కూడా పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ సంస్థలకు చెందిన నిపుణులు అరవింద్ కుమార్ నేతృత్వంలో పనిచేస్తున్నారని వెల్లడించారు. సొరంగంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడటమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంటకోసారి ఫోన్ చేసి, వివరాలు తెలుసుకుంటున్నారని తెలిపారు.

### బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై మేం రాజకీయాలు చేయలేదు...

ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై వస్తోన్న విమర్శలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తప్పుబట్టారు. సీనియర్ మంత్రులం ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. సహాయక చర్యలపై విమర్శలు సరికాదని అన్నారు. తమను విమర్శించే వారు వారి హయాంలో ఏం జరిగిందో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో పేలుడు జరిగి ఎనిమిది మంది మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. కాళేశ్వరం సొరంగ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారని



తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ప్రమాదాలపై తాము రాజకీయాలు చేయలేదని అన్నారు.

## ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై జ్యుడిషియల్
# కమిషన్ ఏర్పాటు చేయాలి

- బాధ్యులైన వారిపై విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్
- సహాయక చర్యలను వేగవంతం చేయాలన్న కేటీఆర్
- మంత్రులు రాజకీయాలు మాట్లాడుతున్నారంటూ హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి25 ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సహాయక చర్యలను వేగవంతం చేస్తూనే, ఈ ప్రమాదానికి బాధ్యులైన వారిపై విచారణ చేపట్టాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వరుసగా పలు ప్రాజెక్టుల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇంతకుముందు సుంకిశాల, పెద్దవాగు ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ఈ ప్రమాదాలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయాలని కేటీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఇతర సస్థల సహాయంతో సొరంగంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావాలని పేర్కొన్నారు.

### మంత్రులు రాజకీయాలు మాట్లాడుతున్నారు: హరీశ్ రావు...

ఎస్ఎల్‌బీసీలో చిక్కుకున్న 8 మంది సురక్షితంగా తిరిగి రావాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే



హరీశ్ రావు ఆకాంక్షించారు. సహాయక చర్యలకు వెళ్లిన మంత్రులు రాజకీయాలు మాట్లాడటం విడ్డూరమని అన్నారు. సహాయక చర్యలకు ఇబ్బందులు రాకూడదనే తాము ప్రమాదస్థలికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ఘటనలో వచ్చిన ఎన్డీఎస్ఏ ఇప్పుడు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగితే ఎందుకు రావడం లేదని నిలదీశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటే స్వాగతిస్తాం

- రేషన్ కార్డుల ప్రకారం రాష్ట్రంలో 4.3 కోట్ల జనాభా ఉందన్న బండి సంజయ్
- కులగణన సర్వేలో 3.7 కోట్లు ఉన్నట్లు వచ్చిందన్న కేంద్ర సహాయమంత్రి
- మిగిలిన 60 లక్షల మంది ఏమయ్యారో చెప్పాలని ప్రశ్న

హైదరాబాద్,ఫిబ్రవరి25 బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే తాము స్వాగతిస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కులగణనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రేషన్ కార్డుల లెక్క ప్రకారం రాష్ట్రంలో 4.3 కోట్ల మంది జనాభా ఉన్నారని ఆయన వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 3.7 కోట్ల మంది మాత్రమే ఉన్నారని ఆయన అన్నారు. మిగిలిన 60 లక్షల మంది ఏమయ్యారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే మంచిదేనని, కానీ ముస్లిం రిజర్వేషన్లు పది శాతం కలుపుకొని 42 శాతం అంటున్నారని, అప్పుడు బీసీలకు 32 శాతమే అవుతుందని ఆయన అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉపాధి రంగాల్లో బీసీలకు ఇప్పటి వరకు 27 శాతం ఇస్తున్నారని, ఇప్పుడు 32 శాతం అంటే ఐదు శాతమే పెరిగినట్లు అవుతుందని విమర్శలు



గుప్పించారు. 42 శాతం బీసీలకు అని చెప్పి, 10 శాతం ముస్లింలకు ఇస్తున్నారని ఆయన అన్నారు.

## సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా అన్ని పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి

- తొమ్మిదో తరగతికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు
- పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు

హైదరాబాద్,ఫిబ్రవరి25 తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లోనూ తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశించింది. తొమ్మిదో తరగతి వారికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచించింది. పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖకు మార్గదర్శకాలు జారీ చేసింది.



# అంగరంగ వైభవంగా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు వీడ్కోలు వేడుకలు

**- కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థిని విద్యార్థులు**
**- ఉన్నతమైన చదువులతో పాటు, మంచి జీవితాన్ని కూడా చూపిస్తాం**
**-ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థిలకు ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత నాదే**
**- విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక వైయస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని అంగరంగ వైభవంగా విద్యార్థిని విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ విద్యార్థులు,సీనియర్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వీడ్కోలు జరుపుకున్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ మల్లికార్జున్,ప్రిన్సిపల్ బర్ల బిక్షం హాజరై జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థులు తమ కోర్సు పూర్తి చేసుకొని కళాశాల నుండి వెళ్ళిపోతున్నందుకు చాలా బాధగా ఉందని, వారు ఎక్కడ ఉన్నా వారి జీవితంలో అన్నివేళలా అభివృద్ధి చెందాలని, కోర్సు పూర్తయిన వారికి జాబ్ మేళా నిర్వహించి ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చూసుకునే బాధ్యత నామీద ఉందని అది ఖచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ...ఎలక్ట్రికల్ టెక్నాలజీ ఒకేషనల్ కోర్స్ పూర్తయిన విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సు లో డైరెక్ట్ గా రెండవ సంవత్సరంలో చేరవచ్చునని మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ కేవలం రెండు సంవత్సరాలలోనే పూర్తి చేయవచ్చని అన్నారు. ఒకేషనల్ ఎం.ఎల్.టి విద్యార్థులు ఎప్ సెట్ ద్వారా ఇంజనీరింగ్ లో చేరవచ్చునని,ఎం.పి.హెచ్ డబ్ల్యు విద్యార్థులు బ్రిడ్జి కోర్స్ ద్వారా డిప్లమా ఇన్ ఫార్మసీ ఎప్ సెట్ ద్వారా ఫార్మసీలో అడ్మిషన్ పొందవచ్చునని,బీటెక్ లో ఫార్మాసిటికల్ ఇంజనీరింగ్,బీటెక్ బయోటెక్నాలజీ మరియు ఇటు డిగ్రీ, బిఎస్సి,అటు పారామెడికల్ కోర్సుల నందు అడ్మిషన్ పొందవచ్చునని మరియు ఉద్యోగం చేయాలి అనుకునే వారు డైరెక్ట్ గా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ...క్రమ శిక్షణ ఉన్నప్పుడు మాత్రమే మన భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ప్రిన్సిపల్ బర్ల బిక్షం మాట్లాడుతూ...విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కూడా ప్రథమ స్థానంలో ఉంటారని జిల్లా రాష్ట్రస్థాయి ర్యాంకులు ఒక్క మా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలని సాధిస్తుందని గర్వంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,కరస్పాండెంట్ మల్లికార్జున్ ప్రిన్సిపల్ బర్ల బిక్షం,అధ్యాపకులు నరసింహ,నరేందర్, రాజు,వెంకటేష్,పూర్వ విద్యార్థులు ఆదిత్య, గణేష్ హత్య అనే నూతన సినీ హీరో మరియు ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్ట శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం శ్రీ విజ్ఞాన్ ఒకేషనల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ ను సన్మానించి కేక్ కట్ చేయించి,విజ్ఞన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు,శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు, విద్యార్థులు శ్రీవాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపకులు, విద్యార్థులు,కృషి ఐటిఐ ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సేవాలాల్, మేరమ్మ యాడి వార్షికోత్సవాలు



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని వాచ్యతండాలో సేవాలాల్ ,మేరమ్మ యాడి వార్షికోత్సవాలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఊరేగింపుతో కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లోవాంకుడోతు బన్సీలాల్,వాంకుడోతు సుధాకర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ,వాంకుడోతు భాగ్య,వాంకుడోతు రాజు తెరాస పార్టీ యువజన విభాగం అధ్యక్షులు,వాంకుడోతురాజు(మాజీ ఉపసర్పంచ్ ),వాంకుడోతు లచ్చు, గణేష్, మనోజ్ కుమార్,రమేష్, ప్రసాద్,గోపీచంద్,భాస్కర్,వాచ్య, సక్కు,గన్న,మోహన్,శివ,శివ రాథోడ్, సాయికుమార్,పాండు,శంకర్, శ్రీను, హనుమంతు,భీచ్య,తదితరులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసిన కేదారి గౌడ్



రాజపేట,ఫిబ్రవరి 25(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రం పరిధిలో బంటు గూడెం లో ఇటీవల మరణించిన ఉప్పరి నరసయ్య,పిట్టల సోమమ్మ కుటుంబ సభ్యులను స్వాతి చికన్ సెంటర్ కేదారి గౌడ్, నరేష్ గౌడ్ పరామర్శించి. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఇరు కుటుంబాలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, రమేష్ గౌడ్, రవి,నాని, కనకయ్య, రామచంద్రయ్య, నరసింహ, భరత్,భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం చలువ పందిరి దాతగా వేమిరెడ్డి జితేందర్ రెడ్డి



మునుగోడు ఫిబ్రవరి 25 (నిజం న్యూస్): మహా శివరాత్రి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ.శివరామ క్షేత్ర ఆలయంలో జరిగే పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి చలువ పందిరి దాతగా తన వంతుగా రూ.10,116/- నగదును ఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నా రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, పిఎసిఎస్ డైరెక్టర్ జిట్టగొని యాదయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, కోనేరు శృజన్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్న న్యూ విజన్ పాఠశాల



నకిరేకల్ జనవరి25( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్టణంలోని సాహితీ నగర్ కు చెందిన న్యూ విజన్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నామని ప్రిన్సిపల్ బి అశోక్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా,పి కీర్తన నకిరేకల్ ఎమ్మెల్యేగా ఎస్ శ్రావణి ప్రధానమంత్రిగా పి వైష్ణవి గవర్నర్గా ఎన్ జాహ్నవి డీఈఓ గా ఎం పూజిత ఎంఈఓ గా టి స్నిగ్ధ ఎక్స్ ఎమ్మెల్యే గా జి హారిక పాఠశాల ప్రిన్సిపాల్ గా కే మహేశ్వరి పాఠశాల డైరెక్టర్లుగా సిహెచ్ దీపిక కుమారి, పి అనూష,ఎం వర్షిని ప్రెసిడెంట్గా అంజన సౌమ్య వివిధ రకాల పాత్రలను పోషించారు అలాగే జిల్లా కలెక్టర్గా ఎం జీవన డిప్యూటీ సీఎం గా డి హాసిని ఎక్స్ సీఎంగా వై అక్షయ అనేక రకాలైన అధికారులు గా మరియు ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ఉపాధ్యాయులుగా అలరించారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బి అశోక్ కుమార్ కే లింగయ్య ఎం రాంబాబు కే రంజిత్ రెడ్డి టి కృష్ణయ్య మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా గ్రీన్ గ్రోవ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు








**- ఎస్ఎం రెడ్డి గార్డెన్స్ లో కల్చరర్ ఫెస్ట్**

చౌటుప్పల్,ఫిబ్రవరి 25(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల గ్రీన్ గ్రోవ్ పాఠశాల దశమ వార్షికాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ 24 ఫిబ్రవరి2025 సోమవారం రోజున ఎస్ఎం రెడ్డి గార్డెన్స్ చౌటుప్పల యందు గ్రాండ్ గా కల్చరల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్ష్మీకాంత్ రెడ్డి జనరల్ సెక్రెటరీ ధర్మ జాగరణ షా సంయోజక్, మండల విద్యాధికారి గురువా రావు,ప్రముఖ సినీ సీరియల్ కళాకారిని రాగిణి,ప్రముఖ సినీ ఆర్టిస్ట్ వేణు శ్రవణ్, అనిల్ రెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారు బండి అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యా విధానం ఏ విధంగా ఉందో తెలియజేస్తూ, విద్యార్థులకు కేవలం మార్కులతో కూడిన భట్టి చదువు అవసరం లేదని విలువలతో కూడినటువంటి విద్యను అందించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలియజేశారు. ప్రాశ్చాత్య సంస్కృతులు భారత సంస్కృతి పై దాడి చేస్తున్నాయని వాటి నుండి తమ పిల్లలను కాపాడుకుంటూ తల్లిదండ్రులు మెల గాలని విద్యార్థుల ఎదుగుదలలో తల్లి పాత్ర ప్రముఖమైనదని తెలియజేశారు. శివాజీని తీర్చిదిద్దిన తల్లి జిజియా బాయ్ లాగా ప్రతి తల్లి ఉండాలని ఆశించారు. వారు ఉపన్యసించిన సత్వర్తన రీతులు కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులను విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది. సినీనటి రాగిణి మాట్లాడుతూ పాఠశాల వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అమోఘంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా రాగిణి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను పరవశులను చేసింది. ఎంఈఓ గురువారెడ్డి మాట్లాడుతూ రాబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ఒత్తిడి లేని విద్యతోనే విజయాలు సాధ్యమని తెలియజేశారు. వ్యాఖ్యాత ఆర్టిస్ట్ వేణు శ్రవణ్ అందరినీ అలరించే విధంగా తన మాటలతో ఆకట్టుకుంటూ కార్యక్రమాన్ని విజయతీరాలకు చేర్చారు. బండి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ యొక్క లక్ష్యం లాభాపేక్ష కాదని విద్యార్థులకు ఉన్నతమైనటువంటి చక్కని విద్యను అందించాలన్నదే అని తెలియజేశారు. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చక్కనైన వేషధారణతో చిన్నారుల అద్భుతమైన నృత్యాలతో ప్రాంగణమంతా కనుల పండుగగా మైమరిపించే విధంగా మారిపోయింది. గ్రీన్ గ్రోవ్ పాఠశాలల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయుటలో సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## రాచకొండ దర్గా ఉర్సు ఉత్సవాలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

**- దర్గా చైర్మన్ ఎండి అక్బర్ అలీ**



సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని రాచకొండ హజ్రత్ గాలిబ్ షహిద్ దర్గా ఉర్సు ఉత్సవాలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని దర్గా చైర్మన్ ఎండి అక్బర్ అలీ తెలియజేశారు. ఈ నేపథ్యంలో దర్గాలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రాచకొండ ఉర్సు ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని ఇక్కడ కోరిన కోరికలు కచ్చితంగా నెరవేరుతాయని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మినుగు గోపాల్,అంతటి స్వామి,అబ్బాన గోని వంశి యాదవ్,అబ్బు షరీఫ్,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,తదితరులు,పాల్గొన్నారు.

## నకిరేకల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

**- మునుగోడు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్**


సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి25,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం నకిరేకల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మునుగోడు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్,పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# ఆలేరులో టాలెంట్ టెస్ట్ నిర్వహించిన జననీ స్వచ్ఛంద సేవా సంస్థ



ఆలేరు ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోనీ వి ఆర్ కళాశాలలో జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ - 2025 విచ్చేసిన మండల స్థాయి పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి జనని ఫౌండర్ కం చైర్మన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ ఆలేరు మండల స్థాయిలో పదవ తరగతి విద్యార్థులు 223 మంది పాల్గొనడం ఇదే ప్రథమ మని అన్నారు. విద్యార్థులు అందరూ పోటీతత్వం పెంచుకోవాలని ఈ టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మా యొక్క ఈ టాలెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆలేరు మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరికీ విద్యార్థులకు అలాగే టాలెంట్ టెస్ట్ నిర్వహించడానికి వి ఆర్ కళాశాల ప్రాంగణం ఇచ్చినందుకు ప్రిన్సిపల్ అయ్యప్ప కు,పత్రికా విలేకరులకు మరియు మీడియా మిత్రులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టాలెంట్ టెస్ట్ 2025 పరిశీలించిన తెలంగాణ గజిటెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే సంస్థ ప్రతినిధులు అధ్యక్షుడు పేరపు ఆనంద్,టాలెంట టెస్ట్ కన్వీనర్ కుంతవత్ కమలాకర్,కోశాధికారి శ్రీకాంత్ జూకంటి,సంపత్,ఎలగందుల శ్రీకాంత్,జూకంటి కృష్ణ,జూకంటి సిద్ధులు,పడకంటి చంద్రశేఖర్,కుజ్జ ఉదయ్,కటకమోజు దీపక్ చారి,కొంతం రవి,కర్రే వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## కైలాసపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి25(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో ని శ్రీ గౌరి రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి కైలాసపురం 28 వ వార్షికోత్సవం కార్యక్రమంలో మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణం,శ్రీ రేణుక జమదగ్నిల కళ్యాణం మహోత్సవ వేడుకలు తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరెట్ లో ముస్లిం సోదరుల సమావేశం





రాజన్న సిరిసిల్ల జిల్లా, పిబ్రవరి 25, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ముస్లిం సోదరులకు పీస్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. రాబోవు రంజాన్ ఉపవాసాలు సందర్భంగా జిల్లాలో ఉన్న అన్ని మసీదులకు శానిటైజర్ పిచ్చి మొక్కలు తొలగించుట మసీదుల వద్ద టెంటు పందిరి వేయుట మంచినీళ్లు సౌకర్యం కరెంటు లైట్లు ఎలాంటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం తరపున అధికారులు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, అన్ని మండలాల మజీద్ కమిటీ అధ్యక్షులు ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం



చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం నిర్వహించరు. కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మార్చిలో జరిగే పరీక్షల్లో చక్కటి ప్రతిభ కనబరిచి కళాశాలకి పేరు తీసుకురావాలని ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని వాటిని మండల కేంద్రంలోని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. గత సంవత్సరం ఉత్తీర్ణత ప్రతిభ సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం కళాశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరిని ఆకట్టుకొంటున్న శివ పార్వతుల సైకత శిల్పం




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా): మహాశివరాత్రి పర్వదినాన్ని పరిష్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, రంగంపేటలో ప్రముఖ సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ మంగళవారం రూపొందించిన శివపార్వతుల సైకత శిల్పం అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాల్ని కాపాడాలనే నినాదంతో.. పార్వతీ పరమేశ్వరుల అన్యోన్యాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలనే ఆలోచనతో ఆది దంపతుల సైకత శిల్పాన్ని ఆయన తీర్చిదిద్దారు.

## జోగాపూర్ 'వాగ్దేవి' లో వేదమంత్రాలతో మహాశివలింగార్చన





చందుర్తి ఫిబ్రవరి 25(నిజం న్యూస్): చందుర్తి మండలం జోగపూర్ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహాశివలింగార్చన కార్యక్రమాన్ని కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహా లింగార్చన కార్యక్రమం మొదట దీపారాధన, కలుశ గణాధిపతి పూజ, అనంతరం రుద్రాభిషేకం ఘనంగా కరస్పాండెంట్ తానే అర్చకుడై విద్యార్థులతో నిర్వహించాడు. పిల్లలందరూ శివనామస్మరణ తన్మయత్వంతో పూజను తిలకించారు. విద్యార్థిని విద్యార్థులు లింగాష్టకం మరియు శివ పంచాక్షరి స్తోత్రం పఠించారు. కరెస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ... పిల్లలు చిన్నప్పటినుండి ఆధ్యాత్మిక భావం కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**- జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి:**



తంగళ్లపల్లి, పిబ్రవరి 25, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగలపల్లి మండల కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించిన మండల బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా బిజెపి అభ్యర్థులైనటు వంటీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటు వంటి చిన్నమలై అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటు వంటి మల్కా కొమురయ్యకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రాడ్యూట్లపై, టీచర్స్ సమస్యలపై ఇప్పటి వరకు కొట్లాడింది ఒక బీజేపీ పార్టీనే అని అన్నారు 317 జీఓ విషయంలో బండి సంజయ్ గారు జైలుకు సైతం వెళ్లారని తెలిపారు. ఈ సమావేశంలో ఆసాని రాంలింగారెడ్డి, గజాభింకర్ సంతోష్, చిందం నరేష్, బోయ రాజు, కాళీ చరణ్, కసుగంటి రాజు, సిరిసిల్ల వంశీ,నులుగొండ శ్రీనివాస్, జిందం సంతోష్, భాను, యాదగిరి, గోపి, శ్రీధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## అన్నపూర్ణ ఆర్యవైశ్య సత్రాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది



వేములవాడ, ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం) శ్రీ రాజరాజేశ్వర క్షేత్రా ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ ను మంగళవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సందర్శించారు. సత్రంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకుని వారి సేవలను కొనియాడారు. ముందుగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వాణి పవన్ కుమార్ ప్రభుత్వవిప్, కు ఘనంగా స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు. సత్రంలో ప్రభుత్వ విప్ తేనేటి విందును స్వీకరించారు.మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యునిగా తనను నియమించి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తాటికొండ పవన్ కృతజ్ఞతలు తెలిపారు.విప్ వెంట ఉత్సవ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పులి రాంబాబు గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబౌతున్న భీమేశ్వరుడు






నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):నేడు మహాశివరాత్రి సందర్భంగా కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం,గొల్లల మామిడాడ గ్రామ శివారు లక్ష్మీ నరసాపురం(పాటిమీద) వేంచేసి ఉన్నమాణిక్యాంబ భీమేశ్వర స్వామి ఉత్సవానికి ముస్తాబయ్యారు.దేవస్థానం కమిటీ వారు భీమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ యువకుల బృందం ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిపేందుకు సన్నద్ధమవుతున్నారు. గ్రామ ముఖద్వారం నుండి భీమేశ్వరాలయం వరకు సుమారు కిలోమీటర్ పొడవున ప్రధాన రహదారిని రంగురంగుల విద్యుత్ దీపాలతో పురాణం, భాగవతం తదితర ఇతిహాసాలలోని ముఖ్య ఘట్టాలను సంబంధించిన దేవతా చిత్రాలను అలంకరించారు. శివరాత్రి రోజు ఎంతో ప్రాముఖ్యత కలిగిన కోటి దీపారాధన కోసం ఐదంతస్తుల కట్టడాన్ని ఏర్పాటు చేశారు. శివరాత్రి రోజున ఆలయానికి వచ్చే భక్తులందరికీ అన్న ప్రసాదం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం చుట్టూ చలువపందిళ్ళు, టెంట్లు వేశారు. ఆలయ చరిత్ర విషయానికి వస్తే క్రీ.శ. 1790 లో అప్పటి పెద్దాపురం మహారాజు రాజా తిమ్మరాయ జగపతి మహారాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లుగా పూర్వీకులు చెబుతారు. తాను స్వయంభువుగా లక్ష్మీనరసాపురంలో వెలుస్తానని తనకు ఆలయాన్ని నిర్మించవలసిందిగా శ్రీ భీమేశ్వర స్వామి తిమ్మరాయ జగపతికి స్వప్నంలో సాక్షాత్కరించి చెప్పినట్లుగా చరిత్ర చెపుతోంది. నల్లమిల్లి వెంకయ్య వంశీయులు ఆలయ ధర్మకర్తలుగా కొనసాగుతూ ఆలయ బాగోగులు చూసుకుంటున్నారు. ఆలయానికి ప్రత్యేక ఆస్తి పాస్తులు లేకపోవడం మూలంగా ప్రతి ఉత్సవాలను నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ గా కొందరు గ్రామస్తులు వ్యవహరించి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.

## కాకినాడ పట్టణంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్తో 20 మోటార్ సైకిల్ సీజ్...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 25:- కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో కాకినాడ టౌన్ కాకినాడ రూరల్ పోలీసులు విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్, నిర్వహిస్తున్నారు. స్థానిక ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్, మహాలక్ష్మి నగర్ ప్రదీప్ నగర్ పగడాల పేట తెల్లవారుజాము నుంచి సీఐలు, ఎస్ఐలు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఎన్నికలకు సంబంధించి పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానితుల తనిఖీలు చేసి, ఎలాంటి రికార్డులు లేని 20 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు కు తరలించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్, నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్, కార్యక్రమాలలో తిమ్మాపురం ట్రైన్ ఏఎస్పీ కుమారి సుష్మిత, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ చైతన్యకృష్ణ ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు ,కోరంగ ఎస్సై సత్యనారాయణ, మూర్తి ప్రసాదు సూర్యకుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి..







కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 25:- నిర్లక్ష్యానికి గురవుతున్న ప్రజాసమస్యల పరిష్కారానికి శాసన మండలిలో ధ్వజస్థంభంలా నిలిచి పోరాడిన ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి) స్ఫూర్తిగా పిడిఎఫ్ అభ్యర్థులను మండలిలో ప్రజాహక్కుల పోరాటంగా నిలుపుకునే బాధ్యత ప్రతి ఓటరు వహించాలని పౌర సంక్షేమ సంఘం మంగళవారం ప్రకటన విడుదల చేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అవినీతికి తావు లేకుండా అధికార ప్రతిపక్ష పార్టీలకు కొమ్ముకాయకుండా ప్రజాపక్షం వహించే నిరంతర కృషి సాధన చేస్తారని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి లేకుండా డిఎస్సి పబ్లిక్ సర్వీస్ పరీక్షల నిర్వహణ అయోమయంగా వున్న తరుణంలో వారి కోసం పరిశ్రమించే పిడిఎఫ్ నాయకత్వం అవసరం వుందన్న విషయాన్ని ప్రతి గ్రాడ్యుయేట్ ఆలోచన చేయాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న డి వి రాఘవులుకు, కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న కెఎస్ లక్షణరావుకు, ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న కె విజయగౌరిలకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని రమణరాజు కోరారు.

## పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను కలసి ఓట్లను అభ్యర్థించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి, నిజం చెప్తా న్యూస్, ఫిబ్రవరి 25: అనపర్తిలో పట్టుభద్రుల ఓటర్ల ను కలిసి కూటమి ప్రభుత్వం గత 7 నెలలుగా చేసిన అభివృద్ధిని, రాబోయే రోజులలో చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్బంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ("1") ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవాల్సినదిగా అనపర్తి జిబిఆర్ కాలేజ్ ఎం ఎన్ ఆర్ కాలేజ్ లో పట్టుభద్రుల ఓటర్లను కోరిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చింతల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గంలో ఎన్ డి ఏ కూటమి నాయకులు, అనపర్తి మండల ఎన్డీఏ కూటమి నాయకులు, అనపర్తి టౌన్ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు విభాగాలు పరిశీలించిన జిజిహెచ్ సూపరింటెండెంట్...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 25 :కాకినాడ గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నందు సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి గైనిక్ వార్డులను పరిశీలించి రోగులతో వారికి అందుతున్న సేవలను గురించి ఆరా తీయడం జరిగినది. రోగుల పట్ల వైద్యులు మరియు సిబ్బంది ప్రవర్తన తీరు, మందులు అన్ని ఇవ్వడం జరిగినదా లేదా ఆసుపత్రి నందు సేవలకు ఎవరైనా డబ్బులు అడిగినారా మరియు ఆసుపత్రిలో శానిటేషన్ సక్రమంగా ఉన్నదా లేదా, ఆసుపత్రిలో పెట్టు భోజనము సరైన పరిమాణంలో ఉన్నదా లేదా మరియు దాని నాణ్యత కోసం ప్రశ్నించడం జరిగినది మరియు లేబర్ రూమ్ వద్ద లేబర్ రూమ్ వద్ద ఉన్న పేషంట్ సహాయకులతో కూడా సంభాషించడం జరిగినది. వారిని వారు అందరూ కూడా ఆసుపత్రిలో అందుతున్న సేవలపై పూర్తి సంతృప్తిని వెలిబుచ్చారు.అలాగే లాండ్రీ, మురుగు నీటి పారుదల వ్యవస్థ పరిశీలించారు. సూపర్డెంట్ వెంట డిప్యూటీ సూపర్డెంట్లు డాక్టర్ పి శ్రీనివాసన్ డాక్టర్ పి విటల్,గైనిక్ హెచ్ఓడి డా.అనురాగమయి మరియు నర్సింగ్ సూపర్డెంట్ పాల్గొన్నారు.చ్ సూపరింటెండెంట్...

# స్ఫూర్తిదాయకంగా రుద్రయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( రామచంద్రపురం )ఫిబ్రవరి 25..నిజం చెపుతాం న్యూస్.. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమం మంగళవారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రుద్రయ్య చౌదరి శిష్యుడు, ప్రముఖ విద్యావేత్త, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ చెలికాని స్టాలిన్, ప్రముఖ నాయకుడు గరికపాటి సూర్యనారాయణమూర్తి ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు. తొలుత గరికపాటి రుద్రయ్య చౌదరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభాధ్యక్షుడు పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... ప్రస్తుతం ఆర్ట్స్ గ్రూప్ యొక్క ప్రాధాన్యత తగ్గటం విద్య రంగానికి శ్రేయస్కరం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్ గ్రూపులతో పాటు ఆర్ట్స్ గ్రూపులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పుడే విద్యా వ్యవస్థలో సమతుల్యత ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు రూపొందించిన డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి,.. ఒక మరపురాని జ్ఞాపకం... విద్యా భారతి సేవలో విశిష్ట అంకం అనే కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా గరికపాటి రుద్రయ్య చౌదరి గౌరవార్థం మోడరన్ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 25 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ సి. స్టాలిన్ మాట్లాడుతూ..... తన భావజాలాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగించిన గొప్ప విద్యావేత్త రుద్రయ్య చౌదరి అని అభినందించారు. పి వెంకటేశ్వర్లు పేర్కొన్నట్లుగా ఆర్ట్స్ గ్రూప్ ప్రాధాన్యతను అందరు గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత జి. వి. రావు మాట్లాడుతూ...తమ మోడరన్ జూనియర్ కాలేజీ గరిగిపాటి రుద్రయ్య చౌదరి పేరు మీదగా నిర్వహించడం తమకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త శేషారెడ్డితో తనకు చిరకాల పరిచయం ఉందన్నారు. అనేక విషయాల్లో శేషారెడ్డి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం పబ్లిక్ పరీక్షలలో టౌన్ పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రుద్రయ్య చౌదరి ఎండోమెంట్ ట్రస్ట్ తరఫున నగదు పురస్కారాలు అందజేశారు. మోడరన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులైన పి. భారతి,కె. రమ్య, జి. చంద్రిక, అశ్వక్ తో పాటు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థిని కె. ఆర్.మహాలక్ష్మి ఈ పురస్కారాలు దక్కించుకున్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథి నల్లమిల్లి శేషారెడ్డికి "ఆదిత్య మహారధి కేరాఫ్ విద్యా వారధి" పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ... ఆదిత్య విద్యాసంస్థల



యూనివర్సిటీగా రూపాంతరం చెందడంలో రుద్రయ్య చౌదరి భావజాలం తనకు ఉపకరించిందని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఉపాధితో కూడిన కోర్సులలో చేరడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను స్వాగతించాలన్నారు.మోడరన్ జి. ఆర్. సి. కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ.... గరిగిపాటి రుద్రయ్య చౌదరి పేరు మీద నడుస్తున్న తమ కళాశాలలో అత్యధిక మార్కులు ర్యాంకులు రావడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త జె.దుర్గాప్రసాద్, డాక్టర్ సి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లల మామిడాడ గ్రామంలో జోరుగా సాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం...

### - కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం గెలిపించండి
### జుత్తుక సూర్య కుమారి



కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 25:-పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామంలో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మద్దతుగా ఇంటింటా ప్రచారం గొల్లల మామిడాడ కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, కార్యక్రమానికి అనపర్తి తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు జుత్తుక సూర్య కుమారి లి పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఉద్దేశించి సూర్య కుమారి మాట్లాడుతూ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు గొల్లల మామిడాడ గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ అఖండ మెజార్టీతో గెలిపించాలని కూటమి ప్రభుత్వం వల్లే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెదపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జత్తుక కృష్ణ,తమ్మలంపూడి శివరామరెడ్డి, అనపర్తి జనసేన సమన్వయకర్త ఆర్ నాగు, గోపిరెడ్డి,జుత్తుక సూరిబాబు, వీరభద్ర మణికంఠ, పింకె మణికంఠ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలపాటి గెలుపు పెద్దల సభకు గౌరవం



మచిలీపట్నం,ఫిబ్రవరి 25,నిజం కృష్ణా జిల్లా బ్యూరో.ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తుండటంతో కూటమి నాయకులు ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మంగళ వారం కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపుకోసం జేనసేనా పార్టీ బందరు అసెంబ్లీ ఇన్చార్జి బండి రామకృష్ణ పట్టణంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు ఉపాధ్యాయులను కలుసుకొని ఆలపాటిని గెలిపించాలని కోరారు.ఆయన గెలుపు పెద్దల సభకు గౌరవం వస్తుందని అన్నారు. పట్ట బద్రులు విజ్ఞతతో ఆలోచించి పార్టీలకు అతీతంగా తమ అమూల్యమైన ఓటును వినియోగించుకొని, తమ ప్రథమ ఓటును ఆలపాటి కి వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గెడ్డం రాజు,కొట్టే వెంకట్రావు, కర్ఫి మహేష్,మంత్రి పృధ్వీ,తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఏద్దడిగా ఉన్న పంట పొలాలను పరిశీలించిన ఏఈఈ రాయుడు,డిసి చైర్మన్ శ్రీనివాస్ ప్రసాద్

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా) కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో నీరు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల పంట పొలాలను పెద్దాడ డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయుడు నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీటి సంఘాలన్నీ ఏర్పడి రైతులకు ఏ విధమైన కష్టం లేకుండా అందరికీ అందుబాటులో ఉండి నీరు అందించాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నీటి సంఘం అధ్యక్షులు, డిసి మెంబర్లు, నీటి పారుదల శాఖ అధికారులు అందరూ కూడా కష్టపడి ప్రతి ఎకరానికి సాగు నీరు అందించాలని, రైతులు అందరూ కూడా సుఖసంతోషాలతో ఈ రబీ పంట బాగా పండాలని, రైతులు అందరూ సమయనం పాటించి అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఎకరానికి కూడా నీరు అందించాలన్నదే మా ఉద్దేశం అని, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మమ్మల్ని నియమించడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగా పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో కొద్దిగా నీటి ఎద్దడి ఉందని తెలిసి పరిశీలించడం జరిగిందని, రైతులకు నీటి ఎద్దడి లేకుండా చూడడం జరుగుతుందని పెద్దాడ బీసీ చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు అన్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ కరకుదురు గ్రామంలో చివర భూములకు నీరు అందడం లేదని పిర్యాదు రావడంతో, దాని నిమిత్తం పరిశీలించడానికి రావడం జరిగిందని, ప్రజెంట్ నాన్ టర్న్ నడుస్తుందని రేపటి నుంచి టర్న్ లో రెండు రోజులు పాటు ఫుల్లుగా నీటిని అందిస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి ఎకరం ఎండిపోకుండా నీరు అందించే బాధ్యత మాది అని అన్నారు. గ్రామంలో ఇవి చాలా చివర భూములని కాబట్టి పెదపూడి మండలం కైకవోలు గ్రామ రైతులు అందరూ కూడా సహకరించి, కింద ఉన్న భూములకు నీరు వచ్చేటట్లు సహకరిస్తే చివర ఉన్న భూములకు కూడా నీరు అందుతుందని రాయుడు నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో



డిసిచైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు, ఇరిగేషన్ అసిస్టెంట్ సునీల్, సానా సతీష్, పాఠం శెట్టి రామన్న, పాఠం శెట్టి లక్ష్మన్న, నందిగం కృష్ణమూర్తి, ఎరుబండి రాజు, తోటకూర బూరయ్య, పెమ్మనబోయిన వెంకన్న, తోటకూర రాము మరియు రైతులు పాల్గొన్నారు.

# కరకుదురు గ్రామంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, కరకుదురు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హితకారిణి సమజం మాజీ డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సింగినీడి నాగ తిరుపతిరావు మాట్లాడుతూ ఈరోజు శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది అన్నారు, ఈ కళ్యాణ మహొత్సవంలో కాకర్ల పూడి రాయపరాజు, ప్రాణుషా దంపతులు చే కళ్యాణ మహొత్సవం జరిగిందన్నారు. కరకుదురు గ్రామంలో ఉన్న దేవాలయం సాక్షాత్తు కాశీలో ఎలాగైతే విశ్వేశ్వర స్వామి వెలసి ఉన్నాడో అదే విధంగా కరకుదురు గ్రామంలో ఉన్నారని, ఈ విధంగా గుడి ఉండడం ఎదురుగా తూర్పు వైపున కాశీలో గంగానది ప్రవహిస్తుందో అదేవిధంగా కరకుదురు గ్రామంలో గుడి ఎదురుగా తూర్పు వైపున గోదావరి నది ప్రవహిస్తుందని, ఈ విధంగా చెప్పాలంటే



చిన్న కాశీ గా మా గ్రామాన్ని చెప్పుకోవచ్చు అన్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శివరాత్రి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. శివరాత్రి పురస్కరించుకుని ఈ ఆలయంలో భారీ ఎత్తున అన్నా సమారాధన చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాలన్నీ చక్కగా జరిపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను భక్తులను కాశీ విశ్వేశ్వర స్వామి ఎల్లవేళలా గ్రామ ప్రజలను కాచి



కాపాడాలని హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ వుండ్రు సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వుండ్రు చంద్రకళ సత్యనారాయణ, సింగినీడి దత్తుడు , సాన శ్రీను, సాన రాంబాబు, కర్నిడి వీరబాబు, పాఠం శెట్టి త్రిమూర్తులు, అడపా పెద్ద, పాఠం శెట్టి మల్లేశ్వరరావు, యెంద్రు వీర్రాజు చౌదరి, పాఠం శెట్టి రామన్న, అడబాల బుజ్జి, పేకేటి వెంకటేశ్వరరావు, అడపా మల్లేశ్వరరావు, అడపా గోవిందు, మరియు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ కి ఎంపికైన మానుకోట ఆడబిడ్డలు. బానోతు వనిత,మంజుల

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, (నిజం న్యూస్).సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో మాస్టర్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ లో భాగంగా 35 సంవత్సరాల పైబడిన మహిళలకు పురుషులకు ఆదివారం నిర్వహించిన పోటీ లలో మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొన్న బానోతు వనిత 400 మీటర్ల పరుగు పందంలో మొదటి స్థానము, లాంగ్ జంప్ లో తృతీయ స్థానము సాధించారు. అదేవిధంగా మహబూబాబాద్ స్పోర్ట్స్ సెక్రటరీ అయిన మంజుల షాట్ పుట్ లో రెండవ స్థానము, డిస్కస్త్రోలో మూడవ స్థానము సాధించారు. వీరు ఇరువురు త్వరలో జరిగే




జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం కు ప్రాతినిధ్యం చేస్తారు. వీరికి రాష్ట్ర కార్యదర్శి రామారావు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు. మహిళలు ఏ వయసు వారైన కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుందని వీరిని చూసిన తర్వాత కలుగుతుంది. వీరిలో బానోత్ వనిత సైన్యంలో సేవలందించి పదవి విరమణ చేసినారు అయినా కూడా దేశం మీద మక్కువతో ఇలాంటి క్రీడలలో పాల్గొని తన సత్తా చాటుతున్నారు. ఈ సందర్భంగా వనితను మరియు మంజులను పలువురు అభినందించారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సు

మచిలీపట్నం,ఫిబ్రవరి 25,నిజం కృష్ణా బ్యూరో. ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ఆటో డ్రైవర్లు నడుచుకోవాలని,లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని బందరు డి.ఎస్.పి.సి హెచ్.రాజు పేర్కొన్నారు.మంగళ వారం పట్టణంలో ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా కొందరు ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బండి నడుపుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రమాదాలకు కారకులవుతున్నారని ఆరోపించారు . ఆటో డ్రైవర్లు తప్పని సరిగా యూని ఫార్మ్ ధరించాలని



సూచించారు.బండి పత్రాలు దగ్గరే ఉంచుకోవాలని,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకో వద్దని హెచ్చరించారు.మద్యం తాగి వాహనాలు నడిపితే సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సై లు,పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కలెక్టరేట్ లోని వివిధ ప్రభుత్వ శాఖలను ఆకస్మికంగా తనిఖీ



**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్. మహబూబాబాద్**

జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, (నిజం న్యూస్) మంగళవారం జిల్లా కలెక్టర్, అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, కలెక్టరేట్లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలనుఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న కార్యకలాపాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు,క్షేత్రస్థాయిలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని,ఉద్యోగులు క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని, సూచించారు,ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేసి రికార్డులనుపరిశీలించారు,వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు,అనంతరం కేజీవిబి పాఠశాల, జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పటల్ ను తనిఖీ చేశారువసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉండాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థులకు మంచి విద్య బోధనలు అందించాలని, క్లాస్ రూమ్ లో పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ.వివరాలుఅడిగితెలుసుకున్నారు,ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అత్యుత్తమమైన వైద్య సేవలు అందించాలని,హాస్పటల్లోని డయాలసిస్, దీర్ఘకాలిక, ఎన్సిడి, తదితర వైద్య సౌకర్యాలు వేగంగా కల్పించాలని, సాధారణ ప్రసవాలుప్రోత్సహించాలన్నారు,ఓపి రిజిస్టర్, వైద్య పరికరాలను పరిశీలించారు, ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రవేశపెట్టిన పథకాలలో ముఖ్యమైనవి వైద్యం, ఆరోగ్యం అని ఆ సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెంట్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, డాక్టర్ లకావత్ వెంకట్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# నేడే ‘మహా శివరాత్రి”...

**- సకల ఏర్పాట్లతో రాజన్న క్షేత్రం ముస్తాబు**
**- రూ.2.39 కోట్లతో భారీ ఏర్పాట్లు**
**-1500 మంది పోలీసులు, 1000 సీసీ కెమెరాలతో బందోబస్తు**
**- మూడు రోజులు స్వామివారికి ప్రత్యేక పూజలు**
**- తరలివస్తున్న లక్షలాది భక్తులు**
**- స్వామి వారిని దర్శించుకోనున్న ప్రముఖులు**

వేములవాడ, ఫిబ్రవరి 25, (నిజం చెపుతాం) వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం మహాశివరాత్రి జాతరకు ముస్తాబైంది. మూడు రోజుల పాటు జరిగే మహా శివరాత్రి వేడుకలకు ఇప్పటికే ఆలయాధికారులు రూ.2.39 కోట్లతో ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా, ఆధ్యాత్మికతకు అద్దం పట్టేలా మహా జాతర వేడుకలను నిర్వహించనున్నారు. దేవాదాయశాఖ, జిల్లా ఉన్నతాధికారులు జాతరను అత్యంత ప్రతిష్టగా తీసుకుని విజయవంతం చేయడానికి సిద్ధమయ్యారు. మహా జాతరలో 4 లక్షలమందికి పైగా భక్తులు వస్తారనే అంచనాలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రాజన్న ఆలయంలో భక్తులకు దర్శనాల కోసం ఆలయంలో ఉన్న కిలోమీటర్ల మేర క్యూలైన్లు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఆలయ గోపురాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం గుడి చెరువు ప్రాంతాల్లో భక్తులకు నీడ కల్పించేందుకు షామియానాలు వేయించారు. అన్ని ప్రభుత్వశాఖల సమన్వయంతో జాతర వేడుకలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. భక్తులకు వైద్యం, శాంతిభద్రతలు, పారిశుద్ధ్యం, తాగునీరు, వసతిగదులు, రవాణా సౌకర్యాలు, **దర్శనాలు ఇతర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి చేపట్టారు.**

జాతరకు వచ్చే భక్తులకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలను అందించనున్నారు. ప్రాథమిక వైద్యచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిప్పాపూర్, జగిత్యాల ప్రయాణ ప్రాంగణాలు, నాంపల్లిగుట్ట, అమ్మవారి కాంప్లెక్స్, ఈవో కార్యాలయం, ఆలయ ప్రధానద్వారం, వైద్యశాలలో అత్యవసచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 104, 108 వాహనాలతో పాటు రెండు బైక్ అంబులెన్సను ఆలయపరిసరాల్లో అందుబాటులో ఉంచుతున్నారు. రాజన్న ఆలయ యంత్రాంగం ఏడు చోట్ల భక్తులకు సహాయకేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిప్పాపూర్ బస్టాండ్, వంతెన వద్ద, జగిత్యాల బస్టాండ్, ఆలయం ముందు, ఆలయం ప్రచారశాఖ,



పార్కింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల వద్ద సహాయకేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

## వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ ఏర్పాటు...

జాతరకు వచ్చే భక్తులకు వాహనాలు నిలిపేందుకు పలుచోట్ల ఖాళీ స్థలాలను సిద్ధం చేశారు. గుడిచెరువులో 25 ఎకరాల విస్తీర్ణంలో వీఐపీ, సాధారణ భక్తులకు వేర్వేరుగా పార్కింగ్లు ఏర్పాటు చేశారు.భక్తుల దాహార్తిని తీర్చేందుకు రద్దీగా ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడకు ఆర్టీసీ బస్సులను నడిపేందుకు రవాణాశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల కోసం జగిత్యాల బస్ స్టాండ్ ప్రాంతం, వేములవాడ ప్రధాన బస్టాండ్ల నుంచి ఆర్టీసీ సేవలను అందించనున్నారు. సికింద్రాబాద్ బస్టాండ్ నుంచి రోజూ ఒక్కబస్సు, జాతర ప్రత్యేకబస్సులు, సాధారణ బస్సులను నడిపిస్తారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, బోధన్, కామారెడ్డిల బస్టాండ్ల నుంచి నిర్విరామంగా నడిపించనున్నారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం...

రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం రా? 7-00 గం॥లకు రాష్ట్ర ప్రభుత్వంచే స్వామి వారికి పట్టు వస్త్రముల సమర్పించారు. రా? 7-30 ని॥లకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే స్వామి వారికి పట్టు వస్త్రములు సమర్పించారు.

## ఆధ్యాత్మికత ఉట్టిపడేలా శివార్చన...

కల్చరల్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ను సంప్రదించి, సుమారుగా 800 మంది కళాకారులతో రెండు రోజులు, రెండు రాత్రులు ఏర్పాటు చేసి శివార్చన వేడుకలను నిర్వహించనున్నారు. సుమారు 15వేలమంది వీక్షించడానికి డిజిటల్ తెరలు గ్రీన్ మ్యాట్లు, కుర్చీలు ఆరెంజ్ చేశారు. విఐపీలకు, సామాన్య భక్తులకు, స్థానికులకు ప్రత్యేకగ్యాలరీలు ఏర్పాటు చేశారు.



## మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత....

ఈ నెల 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో బందోబస్తు లో ఉంటే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చర్యలు చేపట్టారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.

## మహాశివరాత్రి ప్రత్యేక పూజలు ....

25 మంగళవారము ఉ? 5-00 గం? లకు శ్రీ లక్ష్మి గణపతిపూజ, ప్రాతఃకాల పూజ నిర్వహించారు. రా? 9-00 గం॥లకు నిశీపూజ అనంతరము భక్తుల సౌకర్యార్థము లఘు దర్శనము, కోడెమొక్కుబడి నిర్వహించారు. బుధవారముమహాశివరాత్రి పర్వదినము రోజున భక్తులకు స్వామి వారి లఘు దర్శనము, రా? 11-00 గం?ల నుండి ఉదయం? 1-30 ని॥ల వరకు పురజనులకు సర్వదర్శనం, 01-30 ని?ల నుండి 2-30 ని॥ల వరకు దాతలు, స్థానిక అధికారులకు దర్శనం, 03-30 ని?ల నుండి 3-40 గం॥ల వరకు ఆలయ శుద్ధి-మంగళవాయిద్యాలు, ఉదయం 03-40 ని?ల నుండి 4-20 ని? ల వరకు వరకు సుప్రభాతం, ఉ?గం? 04-30 ని? ల నుండి ఉ? 6-00 గం?ల వరకు ప్రాతఃకాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనము, సా?గం॥ 06-05 ని॥లకు శ్రీ స్వామివారి కళ్యాణమండపంలో మహాలింగార్చన,11-35 ని?లకు : లింగోద్భవ కాలమందు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించనున్నారు.

# ప్రశ్నించే గొంతుక పులి సరోత్తం రెడ్డి ని గెలిపించండి



తొర్రూరు ఫిబ్రవరి 25(నిజం చెప్పుతాం) వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో తొర్రూరు పట్టణంలో స్థానిక ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థి నిరుద్యోగుల కోసం అనేక ఉద్యమాలు చేసిన పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.డీఎల పేరుతో, పీఆర్సీ, జీవోల పేరుతో ఉపాధ్యాయ అధ్యాపక వర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి పదిహేను నెలలు పూర్తయినా ఇంత వరకూ ఆ హామీ గురించి ఆలోచన కూడా చేయడం లేదని రేపు జరుగబోయే శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ పల్లె కుమార్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ , జిల్లా నాయకులు వివిధ మోర్చాల బాధ్యులు గడల శేఖర్,చెన్నోజు విజయ్ కుమార్,నూకల నవీన్,కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల నాటి పురాతన శివాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి గుండం శివాలయ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలి

కొత్తగూడ మండల రిపోర్టర్ ఫిబ్రవరి 25( నిజం న్యూస్ )%ఎ% కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకుగుండం రామక్క తీర్థం మరియు కాకతీయుల నాటి పురాతన శివాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి గుండం శివాలయం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జాతర నిర్వహించబడును అని తేదీ ఫిబ్రవరి 25,26,27,28 తేదీలలో నిర్వహించబడును కావున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు శివాలయాన్ని దర్శించండి అంటూ ప్రత్యేక ఆహ్వానం పత్రికను కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిట్ల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, వజ్జ సారయ్య మండల



అధ్యక్షులు , సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు, లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బానోత్ రూప్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బిట్ల శ్రీనివాస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్.కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ, ఇర్ప రాజేశ్వర్ పార్టీ అధికార ప్రతినిధి, గుమ్మడి సమ్మయ్య టౌన్ పార్టీ అధ్యక్షులు,మల్లెల రణదీర్ కొత్తగూడ టౌన్ మాజీ సర్పంచ్, హలవత్ సాలుకి సురేష్ ఎక్స్ ఎంపిటిసి.వెలుదండి వేణు టౌన్ ఉపాధ్యక్షులు, నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ కార్యదర్శి.ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు కట్రోజు బిక్షపతి, చొప్పరీ కుమార్, గోంది రాజు, వీరన్న, సోలెం వెంకన్న. సోషల్ మీడియా సిరిగిరి సురేష్, తదితరులు పాల్గొన్నారు

# సత్య లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



బయ్యారం:ఫిబ్రవరి. 25.(నిజం చెపుతాం )సత్యా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర హెల్త్ క్యాంపు పీహెచ్ గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ క్యాంప్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఉస్మాన్,, ఎమ్ ఎల్ హెచ్ పి పవన్ పాల్గొన్నారు.ఈ క్యాంపులో రోగులకు జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్ పరీక్షలు చేశారు, అదే విధంగా కంటి సంబంధించిన ఐ స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహించారు.క్యాన్సర్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కంటి సమస్యల గురించి రోగులకు వివరించి అక్కడున్న పేషంట్లకి మొండి వ్యాధులపై అవగాహన కల్పించారు.ఈ మెడికల్ క్యాంపులో ఎమ్ఎల్ఎచ్ పి దివ్య, కావేరి, ఏఎన్ ఎమ్ సుశీల,స్వర్ణలత ఆశా వర్కర్స్,తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2న ధర్నా చౌక్ లో ధర్నా. టి.యస్.సి.పి.యస్.ఈ.యు రాష్ట్ర కార్యదర్శి ముబీన్ అహమ్మద్...

**- తెలంగాణ కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, (నిజం న్యూస్)సిపిఎస్ , యుపిఎస్ అనే ఉద్యోగుల పట్ల శాపంగా మారిన మహమ్మారి లను తరిమికొట్టేందుకు సిద్ధం కావాలని ఉద్యోగ ఉపాధ్యాయులు మార్చి 2న జరిగే యుద్ధభేరి కార్యక్రమము ధర్నా చౌక్ హైదరాబాద్ ను ముద్దాడి మన యొక్క ఉనికిని చాటడానికి అందరూ ఏకమై కంకణం కట్టి ఈ రెండు మహమ్మారి లను తరిమి కొట్టి ఓ పి ఎస్ అనే ఉద్యోగ భవిష్యత్తు భద్రత పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచే వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం చేయవలసిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని సోమవారం సాయంత్రం పని దినాల తదానంతరం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో టీఎస్ సిపిఎస్ ఈ యు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు టీఎస్ సిపిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ముబీన్ అహ్మద్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ యుద్ధభేరి పోస్టర్ను ఆవిష్కరించడం జరిగినది వారు ఈ సిపిఎస్ యుపిఎస్ విధానాల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల పట్ల వారి మనోభావాలను కాపాడి ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని మాని పాత




పెన్షన్ విధానాన్ని వెంటనే అమలుపరిచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో ఎం.ఎ ఫెరోజ్, ఆర్. ఐ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పోలేపల్లి. శ్రీనివాస్ మున్సిపల్ జేఏసీ నాయకులు సింగు.రమేష్, కిషోర్ కలెక్టరేట్ సిబ్బంది రాహుల్, ఎం.ఎ మజీద్,నరేష్,సుమతీ,మౌనిక,రాధిక పాల్గొన్నార ఇందులో భాగంగా న్యాయశాఖ అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి యొక్క హక్కు పెన్షన్ లేని జీవితము ఉద్యోగి పదవి విరమణ తర్వాత భద్రత కోల్పోతాడని అవగాహన లేకుండా మోసపూరితమైన కుట్ర చేసి ప్రభుత్వాలు ఈ సిపిఎస్ ను ప్రవేశపెట్టడం ఉద్యోగుల జీవితాల పట్ల శాపంగా మారిందని వారు వాపోయారు ప్రభుత్వాలు వెంటనే పాత పెన్షన్ విధానం అమలుపరిచి ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తినకుండా వారికి పూర్తి భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వం దేనని హెచ్చరించారు వివిధ శాఖల సిపిఎస్ ఉద్యోగులకు వివిధ శాఖల ఓ పి ఎస్ పాత పెన్షన్ ఉద్యోగులు తమపూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగావారు తెలిపినారు.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25,( నిజం న్యూస్) మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో (46) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 నుండి 12.30 వరకు పరీక్షలు ఉంటాయన్నారు, పరీక్షల నిర్వహణకు చీఫ్ సుపర్డెంట్స్ (46) మంది, డిపార్ట్మెంట్ అధికారులు (46) మంది, (11) మంది జిల్లా అధికారులను నియమించడం జరిగిందనీ, జిల్లాలో (4189) మంది బారులు, (4005) మంది బాలికలు మొత్తం (8194) విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు,అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు, ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.కృష్ణవేణి, జి.గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదర్, డిపిఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



బయ్యారం:ఫిబ్రవరి. 25.(నిజం చెపుతాం )బయ్యారం మండల బాలుర హైస్కూల్ ఆవరణలో మండల ఎమ్ఈఓ పి.దేవేంద్ర చారి చేతుల మీదుగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్రం నూతన క్యాలెండర్-2024 అలాగే క్యాలెండర్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ 317 జీవో పరిష్కారం, సిపిఎస్ రద్దు అలాగే తెలుగు ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కారం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌యుపిపిఎస్‌సభ్యులు,ఉపాధ్యాయులుబిక్షం,లక్ష్మీనారాయణ,రామేశ్వరరావు,(శీనివాస్,బి.రవీందర్‌సుధాకర్,లక్ష్మయ్య,నజీమా,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కెరీర్ పై దృష్టి సారించాలి



తొర్రూరు ఫిబ్రవరి 25(నిజం చెప్పుతాం)విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించి కెరీర్ పై దృష్టి సారించాలని తెలంగాణ ఆదర్శ పాఠశాల గుర్తూరు నందు పీఎం శ్రీ లో భాగంగా ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు అధ్యక్షతన మోటివేషన్ అండ్ కెరీర్ గైడెన్స్ నిర్వాహకుడు ఆర్. బుచ్చయ్య ఆధ్వర్యంలో 9, 10 ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటివేషన్ కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించి, కెరీర్ పైన దృష్టి పెట్టి త్రిశూల వ్యూహాన్ని పాటిస్తూ రాబోయే పబ్లిక్ ఎగ్జామ్స్ ని ఎదుర్కోవాలని ప్రతి విద్యార్థి కష్టపడుతూ కాకుండా ఇష్టపడుతూ చదవాలని చెప్పడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతూ జీవితంలో గొప్ప స్థాయిలో ఉండాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, స్రవంతి, ఎం. నరసింహారావు, రాజు ,వెంకన్న, లింగయ్య, జె.నరసింహారావు ,రఫీ, కోటేశ్వరరావు, బసవయ్య, హరికృష్ణ, కృష్ణ ప్రకాష్, మల్లయ్య, వీణ ,రజిత , వరప్రసాద్, భూపాల్, యాకాబరం విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవారి గుడినిర్మానం కోసం విరాళామందించిన సనుప సుదర్శన్



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 25 నిజం చెబుతాం గూడూరు మండలం లో దామరవంచ లక్ష్మీ తండాలో శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి గుడినిర్మానం కోసం సనుప సుదర్శన్ గూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సహాయంగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు గడిల రమేష్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు వాంకుడోత్ బిక్కు సహాయ కార్యదర్శి నూనవత్ వెంకన్న గూడూరు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ యాకుపాషా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంగారు సుధాకర్ గ్రామ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోతు మహేష్ వాంకుడోత్ వెంకన్న వాంకుడోత్ ప్రసాద్ దారవత్ ఉపేందర్ నునవత్ రాజు వాంకుడోత్ రాందాస్ వాంకుడోత్ నంద తదితరులు పాల్గొన్నారు

# తాటిచెట్టు లేకుంటే మా జీవనాధారం ఎలా? గౌడన్నల ఆవేదన..

**- మా వృత్తిని కాపాడండి ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్, ఆకుల శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి**
**- తాటి చెట్లను నరికివేత ఆపండి- తాటికల్లు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి"**
**- తాటి చెట్టు లేకుంటే మా వృత్తి ఎలా?"**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, నిజం న్యూస్)తాత ముత్తాతల నుండి వస్తున్న గౌడ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నామని, కానీ తాటి చెట్లను నరికివేయడం వల్ల తమ జీవనాధారం కోల్పోతున్నామని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి తాటి చెట్లను పెంచే కార్యక్రమాలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు."తాటికల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుంది" %-% ముసిగింపుల దేవయ్య.. "తాటి చెట్టు ప్రకృతి ప్రసాదం. దాని నుంచి తీసే తాటికల్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ ప్రజలు రసాయనాలతో కల్తీ చేసిన మద్యం వైపు మొగ్గు చూపుతుండటంతో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. శుద్ధమైన తాటికల్లు అందించడానికి మేము ఎంతగానో కష్టపడుతున్నాం" అని ముసిగింపుల దేవయ్య అన్నారు.

**"గౌడ వృత్తి %-% కత్తిమీద సామే"- గునగాని నాగేష్ ....**

"చెట్టు ఎక్కి తాటి చెట్టు నుండి కల్లు తీసుకోవడం సులభం కాదు. ప్రతి రోజూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని చెట్లెక్కుతాం. మేము చేసే ఈ కష్టం అర్థం చేసుకోకుండా, మమ్మల్ని పట్టించుకోకుండా బెల్ట్ షాపులను ప్రోత్సహించడం బాధాకరం" అని గునగాని వాపోయారు.

**"బెల్ట్ షాపుల ముప్పు %-% మాదకద్రవ్యాల బారిన ప్రజలు" - ముసిగింపుల ఆకుల శ్రీనివాస్....**

"ప్రభుత్వం నిషేధించాల్సింది బెల్ట్ షాపులు. మద్యం వల్ల ప్రజలు ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. తాటికల్లు ప్రకృతిసిద్ధమైనది, ఆరోగ్యకరమైనది. దీన్ని ప్రోత్సహిస్తే ప్రజలకు మేలు, గౌడ వృత్తికి ప్రోత్సాహం" అని ఆకుల శ్రీనివాస్ తెలిపారు."తాటి చెట్ల సంఖ్య తగ్గిపోతుంది %-% ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి""తాటి చెట్లు తగ్గిపోతున్నాయి. ఇది మా వృత్తికి ముప్పుగా మారింది. తాటి చెట్లు లేనిపక్షంలో తాటికల్లు ఎక్కడి నుంచి వస్తుంది? ప్రభుత్వం స్పందించి తాటి చెట్లను నాటే కార్యక్రమాలు చేపట్టాలి" గీత కార్మికులు అని ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్, ఆకుల శ్రీనివాస్ కోరారు."నగరవాసులకు శుద్ధమైన తాటికల్లు అందించాలంటే%ా%" .."నగరవాసులు తాటికల్లుకు మక్కువ పెంచుకుంటున్నారు. కానీ గ్రావలకే రావాల్సిన పరిస్థితి. పట్టణాల్లో తాటికల్లును అందించేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తే, మాకు ఉపాధి లభిస్తుంది" అని ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్, ఆకుల శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు."ప్రకృతిని కాపాడితేనే మాకు భవిష్యత్తు" %-% గీత కార్మికులు."ప్రకృతి మమ్మల్ని కాపాడుతుంది, కానీ మనం ప్రకృతిని కాపాడాలి. తాటి చెట్లను నరికివేయకుండా, కొత్త చెట్లను నాటే కార్యక్రమాలు చేపట్టాలి. అప్పుడే మా వృత్తి కొనసాగుతుంది" అని అన్నారు.

**"ప్రభుత్వం గౌడ వృత్తిని కాపాడాలి" %-% ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్ ఆకుల శ్రీనివాస్..**

"ప్రభుత్వం మాకు ఆర్థిక సహాయం అందించాలని, తాటికల్లును మార్కెట్ చేయడానికి ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేయాలని, తాటి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని మేము కోరుతున్నాం" అని ముసిగింపుల దేవయ్య, గునగాని నాగేష్, ఆకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. "ప్రజలు సహకరించాలి %-% తాటి చెట్లను కాపాడాలి"..."ప్రజల సహకారం లేకుండా తాటి చెట్లను కాపాడడం కష్టం. తాటి చెట్లను నరికివేయడం ఆపాలి. గ్రామాల్లో తాటి చెట్లు పెరిగేలా చర్యలు తీసుకోవాలి" అని గీత కార్మికులు సూచించారు.

**"తాటికల్లు కోసం పోరాటం చేస్తాం!- %గౌడ గీత కార్మికులు ..**

"మా వృత్తిని కాపాడుకోవడానికి మేము పోరాడతాం. తాటి చెట్లను నరికివేయకూడదని, ప్రభుత్వము మాకు అండగా నిలవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం" అని గీత కార్మికులు తెలిపారు.

**"తాటి చెట్టు జీవనాధారం- తాటికల్లు ఆరోగ్యానికి మేలు"..**

ప్రభుత్వం తాటి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించి, గౌడ వృత్తికి మరింత స్థిరత తీసుకురావాలి. తాటి చెట్ల రక్షణతోనే, గౌడన్నల జీవనోపాధి కాపాడబడుతుంది.

**తాటి కల్లు అమృతం- కల్తీ మద్యం విషం!.. గీత కార్మికుడు ఘనగని నాగేష్ ఎడ్జెర్ల సూచనలు..**



తాటి కల్లు, ఈత కల్లు సహజమైన పోషక పదార్థాలతో నిండిన ఆరోగ్యకరమైన పానీయాలు. అయితే, సమాజంలో అధికంగా పెరిగిపోతున్న మద్యం అలవాటుతో యువత కల్తీ మద్యం వైపు ఆకర్షితమవుతూ ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. ఈ విషయంపై ఎడిచెర్ల గీత కార్మికుడు ఘనగని నాగేష్ ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజలకు కీలక సూచనలు చేశారు.

**కల్తీ మద్యం ప్రమాదకరమైనది!..**

నాగేష్ స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. "వైన్ షాపులలో దొరికే కల్తీ మద్యం అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతోంది. తాటి కల్లు, ఈత కల్లు మాదిరిగా సహజసిద్ధమైనది కాకుండా, ఇవి రసాయనాలతో కల్తీ చేసి తయారుచేయబడుతున్నాయిదీని ప్రభావం వ్యక్తి ఆరోగ్యంపై దీర్ఘకాలికంగా తీవ్రంగా పడుతుంది."

**ఎడ్జెర్ల గీత కార్మికుడు నాగేష్ విజ్ఞప్తి - "స్వచ్ఛమైన తాటి కల్లు తీసుకోండి, కల్తీ మద్యం దూరం పెట్టండి!"..**

"నేటి యువత కల్తీ మద్యం వైపు మళ్లడం వల్ల, వారి ఆరోగ్య భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మద్యం వలన కలిగే అనర్థాలు ఆలోచించి, మన సంప్రదాయమైన తాటి కల్లు, ఈత కల్లు వంటి సహజమైన ఆరోగ్య పానీయాలను వినియోగించండి" అని నాగేష్ సూచిస్తున్నారు.ఆరోగ్యంగా జీవించాలంటే సహజమైనది ఎంచుకోవాలి. కల్తీ మద్యం నుంచి మీ కుటుంబాన్ని, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి!.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో సర్వం సిద్ధం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, (నిజ%శీ% న్యూస్) మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు, జిల్లాలో మొత్తం (16) పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, (1112) మంది మేల్, (551) మంది ఫిమేల్, మొత్తం (1663) మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు, ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రేపు అనగా (26) రోజు ఫాతిమా హై స్కూల్ లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు, కల్పించి ఎన్నికలు నిర్వహణకు జిల్లా సిద్ధంగా ఉన్నామన్నారు,ఈ కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి,ఎన్నికల నోడల్ అధికారులు డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుమోహన్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఓ మరియాన్న, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, డిడి గ్రౌండు వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ



రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపర్డెంట్ మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు .

# బైండోవర్ ఉల్లంఘన యాబై వేల రూపాయల జరిమానా విధింపు

**- ఎక్సైంజ్ సిఐ బిక్షపతి**

గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 25 నిజం చెబుతాం కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లికు చెందిన బైరబోయిన రాములు అనే వ్యక్తికి ఇంచార్జ్ తహసిల్దార్ బి పద్మావతి యాబై వేల రూపాయలు జరిమానా విధించడంతో, భైరబోయిన రాములు యాబై వేల రూపాయలు చెల్లించడం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కొత్తగూడ మండలం పొగుళ్లపల్లికు చెందిన బైరబోయిన రాములు అనే వ్యక్తి గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో అతనిని కొత్తగూడ తహసిల్దార్ ఏ రమాదేవి గారి ముందు తేదీ 25-01-2025 న బైండోవర్ చేయటం జరిగింది. అయితే సదరు బైరబోయిన రాములు మళ్లీ 10-02-2025 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడం జరిగింది. అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు భైరబోయిన రాములు ను కొత్తగూడ ఇంచార్జ్ తహసిల్దార్ బి పద్మావతి ముందు ఈ రోజు ప్రవేశపెట్టగా వారు అతనికి యాబై వేల రూపాయల జరిమానా విధించడం తో బైరబోయిన రాములు యాబై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించటం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్ బిక్షపతి తెలిపారు. ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాముఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్ రాజేశ్వరి,






హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, నందకిషోర్, సాయి రామ్, జటోత్ కిషోర్ లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా...

తొర్రూరు ఫిబ్రవరి 25(నిజం చెప్పుతాం) రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తొర్రూరు ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయిన ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విస్మరించిందన్నారు ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు, ఎలక్ట్రికల్ ప్రైవేట్ బస్సులను రద్దుచేసి ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేయాలని, కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు కార్యక్రమంలో జేఏసీ నాయకులు జై యాదగిరి, చారి, బాబు ,సరియా కె.వి రమణ బిఆర్ చందర్ ,రమేష్ సిహెచ్ వనజ ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజ సేవకుడు మొక్క ఉపేందర్‌కు గౌరవ డాక్టరేట్ పురస్కారం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 25( నిజం చెబుతాం)సామాన్యులలో అతి సామాన్యుడే అందుల దివ్యంగుడు అయినా అసమాన్యుడు..! ఈ దివ్యాంగుడు..! అయినా.. మొక్కవోని ధైర్యంతో, ఆత్మ ధైర్యంతో ముందుకు వెళ్లి సమాజాన్ని చదివిన ఒక దివ్యాంగ మేధో కృశీవలుడు. స్టీఫెన్ హాకింగ్, ఒక మదర్ తెరిసా, స్వామి వివేకానందలు తనకు ఆదర్శమంట్టూ సమావేశంలో ముందుకు సాగుతున్న ఉన్నత విద్యావంతుడు మొక్క ఉపేందర్ కు గౌరవ డాక్టరేట్ ఇవ్వడం ఆనందంగా ఉందని ప్రముఖ సినీ హీరో చింతకుంట మాణిక్ రావు అన్నారు. నగరంలోని త్యాగరాయ గాన సభ కళా సుబ్బారావు కళావేదికలో జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ "గోదావరి గట్టుమీద రామచిలకవే"అనే సంగీత విభావరిలో ఈ అవార్డు అందజేయడం ఆనందంగా ఉన్నదని అన్నారు. సామాజిక సేవలో విశిష్ట సేవలు అందజేస్తున్న వారికి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజీగూడ దివ్యాంగుల కాలనీకి చెందిన మొక్క ఉపేందర్ కు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఆ సంస్థ గౌరవ సలహాదారు బోర్డు సభ్యులు డాక్టర్ పి వి సి అంజనీకుమారి ఫౌండర్ చైర్మన్ బోర్డు సభ్యులు డాక్టర్ ఆలూరి విల్సన్ చేతుల మీదగా అందుకోవడం జరిగింది. మొక్క ఉపేందర్ సమాజంలో కవిగా,రచయితగా, పరిశోధకులు గా, దివ్యాంగుల పెన్నల్ల ఉద్యమకారుడిగా, తెలంగాణ ఉద్యమకారులుగా, జర్నలిస్టుగా దివ్యాంగుల సంఘం నాయకులుగా, దివ్యాంగుల సంఘాలకు అడ్వైజర్ గా, విశేష సేవలు అందిస్తున్నట్లు తమ సంస్థ





గుర్తించడం జరిగిందని ఈ సందర్భంగా 2025 వ సంవత్సరానికి గాను గౌరవ డాక్టరేట్ అందిస్తున్నట్లు ఆలూరి విల్సన్ తెలిపారు. సభా కార్యక్రమానికి ముందు గాన సరస్వతి స్వర కౌముది సుస్వరం జ్యోతి బహుళ గాయని జ్యోతి ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు రావుల దేవి జ్యోతి తెలుగు హిందీ సినీ గీతాలతో అలరించారు. ముఖ్య అతిథులుగా సినీ హీరో చింతకుంట మాణిక్ రావు సీనియర్ సివిల్ కోర్ట్ హైదరాబాద్ కార్యాలయ పర్యవేక్షకులు పివిపి అంజనీ కుమారీ, డాక్టర్ ఆలూరు విల్సన్ డాక్టర్ ఇందిరా, లక్ష్మీ, అనురాధ, ఆనంది, యాదగిరి, వాసుదేవరెడ్డి, కృష్ణ ప్రసాద్, రవి కిరణ్, వారి గానామృతాన్ని వినిపించారు. ఈ కార్యక్రమానికి శ్రీపతి అచ్యుత వ్యాఖ్యానం అందించారు. శ్రీనివాస నాయుడు సెగ్గం కొమరవెల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టరేట్ పొందిన మొక్క ఉపేందర్ ను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట నడిగూడెం మండలం, సిరిపురం గ్రామం లో జన్మించిన మొక్క ఉపేందర్ తండ్రి నాగేశ్వరరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ (ఎకనామిక్స్), ఎంఏ (తెలుగు), బి.ఇడి, ఎం.ఇడి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఫిల్ (ఎకనామిక్స్) ప్రస్తుతం ఓయూలో (పీ.హెచ్డీ) చేస్తుండటమే కాక దివ్యాంగుడైన ఉపేందర్ కరోనా సమయంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత మొక్క ఉపేందర్ మాట్లాడుతూ ...తనకు ఇంతటి గౌరవ డాక్టరేట్ పురస్కార సత్కారాన్ని షీల్డ్, ప్రశంసా పత్రం అందించిన ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాదు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సమాజంలోని సమస్యలపై సామాజిక అభివృద్ధిపై తన బాధ్యత ఇంకా ఈ అవార్డుతో పెరిగిందని తాను ఈ స్థాయిలో ఉన్నానంటే నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు నా చుట్టూ ఉన్న సమాజమే నన్ను ముందుకు నడిపిస్తుందని అందుకు వారు ఇచ్చిన గౌరవ డాక్టరేట్ ఒక గొప్ప నిదర్శనమని అన్నారు.

## ఏఐసీసీ ఆదివాసులతెలంగాణ కాంగ్రెస్ పార్టీ జిల్లావైస్ ప్రెసిడెంట్ గా భూక్య పద్మ



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 25 నిజం చెబుతాం గూడూరు మండలం లో దామరంచ గ్రామం భూక్య పద్మ గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ కార్యకర్తగా గ్రామ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న నన్ను ఏఐసీసీ ఆదివాసుల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన ఏఐసీసీ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ మహబూబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ గారికి మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆదివాసి జిల్లా అధ్యక్షులు బోడ రవి నాయక్ స్టేట్ కోఆర్డినేటర్ గూగులోతు వెంకట్ నాయక్ మరియు మండల పార్టీ అధ్యక్షులు చిట్ట వెంకన్న మహిళ కాంగ్రెస్ నాయకురాలు చెన్నూరి విజయలక్ష్మి సేవాలాల్ రాష్ట్ర నాయకురాలు లాకావత్ పద్మ గారు నారదు సత్యం మనోరమ భూక్య లక్ష్మి దేవి మాధవి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు ఇప్పిచ్చిన వారికి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు

## మహా శివరాత్రి సందర్భంగా పెంబట్ల దుబ్బ రాజన్న జాతర ఏర్పాట్లు....



జగిత్యాల, ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం)ప్రముఖ దైవ క్షేత్రము అయిన పెంబట్ల దుబ్బ రాజన్న దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభము కానున్నాయి .5రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు... భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు,కోనేరు వద్ద శుద్ధమైన నీటిని ఏర్పాటు చేయడం , పోలీసు,,వైద్య,పారిశుధ్య ఏర్పాట్లు ఉత్సవాల్లో రుద్రాభిషేకం,స్వామి వారి కళ్యాణం, జాగరణ,రథోత్సవం, అన్న పూజ,స్వామి వారికి విశేష పూజలు నిర్వహన ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసిన జిల్లా %ూ% అశోక్ కుమార్

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ముల్లి పావని జంగయ్య యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 25 (నిజం చెబుతాం)మంగళవారం ఘట్కేసర్ మున్సిపల్ 1వ వార్డు లోని ఎన్ ఎఫ్ సి నగర్ కొండాపూర్ లో 12 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్లిముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎన్ ఎఫ్ సి నగర్ కొండాపూర్ లో 12 లక్షల నిధులతో నిర్మిస్తున్న పనులను స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ తో కలిసి పరిశీలించడం జరిగింది, రానున్న రోజుల్లో ప్రతి వార్డు లోని వాడ లను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లేందుకు నా వంతు కృషి తప్పకుండ చేస్తానని తెలుపుతూ సంబంధిత కాంట్రాక్టర్ కు రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా నాణ్యమైన సిమెంట్ వాడాలని సూచించారు, ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ చిలుగురి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగరాజు ముదిరాజ్,మాజీ సర్పంచ్ రమేష్ బి ఆర్ ఎస్ నాయకులు ఇమ్మడి యాది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



ఊర్కొండ న్యూస్ 25 నిజం చెపుతాంనాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకుంట పేట ప్రాథమిక పాఠశాలలో ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా. టి విషిత. కలెక్టర్గా సాహనాజ్. డీఈవోగా అలినా బేగం. ఎం ఈ ఓ నిశాంత్ సుహానా. ఎంపీడీవో గా కె రిషిక. 15 మంది ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మురళి గౌడ్ ముఖ్య అతిథిగా వచ్చారు. విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉన్నంత స్థానానికి చేరుతారని మండల విద్యాధికారి మురళి గౌడ్ తెలిపారు. ఎస్ఎ తెలుగు పాండు. సి అర్ పి రూఫాస్.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే అలివేలమ్మ. ఉపాధ్యాయులు. బి రమేష్. పి శ్రీనివాస్. జి భాగ్యలక్ష్మి. సి సేత్వరాణి. ఏ రవీందర్. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు


# నీరా కేఫ్ ఎత్తివేత గౌడన్నల నిరసన..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 25 (నిజం చెబుతాం)నీరా కేఫ్ గౌడ్ ఆత్మగౌరవం జై తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ పంజాల శ్రవణ్హోటల్ గా మార్చేందుకు టూరిజం శాఖ ప్రయత్నాలుగౌడన్నల ఆత్మగౌరవ పతాకకు తీవ్ర అవమానంకేఫ్ ఖాళీ చేయాలని త్వరలో నోటీసులు అగ్రకుల వర్గానికి ధారాదత్తం దిశగా యత్నం,నిర్వహణను గాలికి వదిలేసిన ఎక్సైజ్ శాఖ,ఇష్టారీతిన టూరిజం శాఖ ఎండీ వ్యవహారం,ఏడాదైనా కేఫ్ వైపు కన్నెత్తి చూడని మంత్రి,గౌడ్ అన్న ఆత్మగౌరవం కోసం గత ప్రభుత్వం నిరాకెప్ ను ప్రారంభిస్తఆ కెఫ్ ను ఎత్తేసి హెూటల్ గా మార్చి.మరొక సామాజిక వర్గానికి ఇచ్చెయోచనలో టూరిజం శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి. కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిఉన్నారని అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారని విశ్వాస నీయ సమాచారం.బిఆర్ఎస్ ప్రభుత్వం. గత తెలంగాణ ప్రభుత్వం నెక్లెస్ రోడ్ లో 20 కోట్లతో ప్రారంభించిన నీరా కేఫ్ గౌడ్ అన్న ఆత్మ ప్రతీక పతాకా.రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగాహెూటల్ గా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.కులవృత్తులకు ఆదరణ కరువు ఉన్న వాటిని తొలగించే యోచొన మార్పు అంటే ఇదేనేమో కాంగ్రెస్ ప్రజా పాలన. నెక్లెస్ రోడ్ నీరా కేఫ్ కార్యక్రమంలో పాల్గొన్న సర్దార్ సర్దార్ పాపన్న సినిమా హీరో పంజాల జైహింద్ గౌడ్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎలిగంటి విజయ్ గౌడ్ అంబాల నారాయణ గౌడ్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ మాజీ రాష్ట్ర కన్వీనర్ పల్లె రవికుమార్ గౌడ్ మాజీ గీత కార్పొరేషన్ చైర్మన్ తీగల రామన్న గౌడ్ అయిలి వెంకన్న గౌడ్ వేముల వీరేశం గౌడ్ బండి సాయన్న గౌడ్ గోపాల్,రాష్ట్ర అధ్యక్షుడు బింగి భరత్ గౌడ్ దేశం మహేష్ గౌడ్ ముదోని రామ్మోహన్ గౌడ్ బొబ్బర్ బిక్షపతి గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన యువ నాయకుడు నితీష్ బాబు






## శ్రీ శివశంకర మహమ్మాయి దేవాలయంలో పూర్ణాహుతి,అన్న ప్రసాద వితరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 25 (నిజం చెబుతాం)ఉప్పల్ శ్రీ శివశంకర మహమ్మాయి దేవాలయంలో వార్షికోత్సవ కార్యక్రమాల సందర్భంగా పూర్ణాహుతి, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, బిక్ష పతి,రాజు గోపాల చారి, శ్రీను, పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి, పురుషోత్తం,శ్రీధర్,రాజ మల్లేశ్ చారి, శమీర్ పేట హనుమంతు రెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్,శ్రీనివాస్ రావు,తీగ విఠల్ రావు, నర్సింగ్, రావయ, మామిల్ల బాల్ రాజు, శ్రీనివాస్, మల్లేశ్,మహేష్, సంతోష్, సాయి, శివ,ఉపేందర్,దువ్వల రామేశ్, మరియు,శ్రీకాంత్ చారి,పాపయ్య గౌడ్,బుడిగె మల్లేశ్,ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్,మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మోహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మన మూలలతో చావ సినిమా, బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 25 ( నిజం చెబుతాం )భారతదేశ చరిత్ర పుటల్లో నిర్లక్ష్యంగా పక్కన బెట్టిన అనేకమంది యోధుల త్యాగం,వారు యుద్ధాల్లో సాధించిన గొప్ప విజయాలం, అందించిన మరపురాని పాలనా నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఉప్పల్ లోని మల్టీప్లెక్స్ థియేటర్ లో బీజేపీ యువ మోర్చా నాయకులు రాము యాదవ్,బండారి పవన్ రెడ్డి మచ్చేందర్ రెడ్డి లతో కలిసి ఛత్రపతి శివాజీ తనయుడు శంబాజి మహరాజ్ జీవిత చరిత్ర చావా ను తిలకించారు.ఈ సందర్భంగా ఆయన భారతదేశాన్ని విదేశీ ముస్లిం ముష్కరులదండయాత్రలు,ధమననీతిని తట్టుకొని అఖండ హిందూ సామ్రాజ్య స్థాపన పాలనలో శివాజీ మహారాజ్ ఆయన తరువాత శాంబాజీ చరిత్రలు తెలుసుకోవడం మరియు ఆయా ఘటనలు హిందువుగా గుండె ఉప్పొంగేలా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## 46 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 25 (నిజం చెబుతాం)మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ కాలనీలో సుమారు 46 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తీ స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఈ యొక్క సిసి రోడ్ పీర్లకోట నుండి బాక్స్ రేట్ వరకు ఉన్న నాలుగు లైన్లలో ఉంటుంది, ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని, డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కు కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇనస్పెక్టర్ చారి, నాయకులు వంజలి ప్రవీణ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, నవీన్ ముదిరాజ్ దుర్గారెడ్డి, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, శశి రాజ్, మహేష్, గణేష్, రామకృష్ణ, చారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోన్ లో హలీం విక్రయ దారులతో సమావేశం జోనల్ కమిషనర్




శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 ( నిజం చెపుతాం ) : – జోనల్ కమీషనర్ ఆదేశాల మేరకు వివిధ సర్కిళ్లకు చెందిన శేరిలింగంపల్లి జోన్లోని హలీం విక్రయదారులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి హలీం తయారీలో తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యలు, వాటిని సజావుగా పంపిణీ చేయడం గురించి వివరించారు.ఈ సమావేశంలో డా.విల్సన్ డిడి పశువైద్యాధికారి అబ్దుల్ బాసిత్ వెటర్నరీ ఆఫీసర్, అలాగే అన్ని సర్కిల్ల అసిస్టెంట్ సిటీ ప్లనర్స్ అన్ని సర్కిల అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు అలాగే ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా హాజరయ్యారు

# యాదవులంతా ఐక్యమత్యంతో ముందుకు నడవాలి



- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 ( నిజం చెపుతాం ) : - తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. కులగనణ మరియు (42)% బిసి రిజర్వేషన్ చట్టబద్ధత చేపడుతున్న తరుణంలో యాదవ కుల బాంధవులతో వివిధ జిల్లాల నుండి మరియు హైదరాబాద్ లోని జంట నగరాల నుండి యాదవ బంధువులతో పెద్దఎత్తున కుల గణన మరియు (42)% బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత చేపట్టడం జరిగింది బీసీల పాలిట బాంధవుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కొనియాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద(2)వ సామాజిక వర్గముగా అయినటువంటి యాదవులకు ఈ రిజర్వేషన్ వలన విద్య, వైద్య, ఉద్యోగ సామాజిక ఆర్థిక రాజకీయంగా రంగాలు ఈ రిజర్వేషన్ వల్లే సాధ్యమవుతాయని యాదవ పెద్దలు తెలియజేశారు. అనంతరం మల్లికార్జున కర్గే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ తదితర జిల్లా అధ్యక్షులు, సభ్యులు, మహిళ అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# పలు సీసీ రోడ్లకు రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 65 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..అలిండ్ సొసైటీ, భాగ్యలక్ష్మి నగర్ ఫేస్ -2 కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పద్మరావు, అలిండ్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, భాగ్యనగర్ ప్రెసిడెంట్ మోహన్ ప్రసాద్, అలిండ్ సొసైటీ సెక్రటరీ సత్యం, ట్రెజరర్ ప్రకాష్, రామ్ రెడ్డి, సాయి రెడ్డి, రంగారావు, కిషోర్, చందు, వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వరా రెడ్డి శర్మ, చిన్ని సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, ఖయుమ్, శ్రీనివాస్, భాగ్యనగర్ ఫేస్ 2 సెక్రటరీ పద్మారెడ్డి, సెక్రటరీ సూర్య జనార్దన్, మల్లేష్, నటరాజ్, జగన్నాథ్ రావు, నాగేశ్వర్ రావు, ఈశ్వర్ రావు, శ్రీధర్, బాలకృష్ణ, సాయి రెడ్డి, ముస్తఫా, అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈర్ల చెరువు పార్క్ లేదా బీర్ల చెరువా ?



**- జనసేన పార్టీ ఇంచార్జి మాధవరెడ్డి.**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి మంజీర పైప్లైన్ రూట్ లో ని ఈర్ల చెరువు పార్క్ అనారోగ్యకరమైన పరిస్థితుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. చెరువు అభివృద్ధి కోసం మేయర్ విజయలక్ష్మి దత్తత తీసుకున్నప్పటికీ, పనులు కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. డ్రైనేజీ నీరు నేరుగా చెరువులోకి%ళా% ఆరోగ్యానికి ముప్పు చెరువును సంరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే డ్రైనేజీ నీటిని నేరుగా చెరువులో కలిపేస్తున్నారు. దీంతో భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. ప్రజలు తాగునీటికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాకింగ్ ట్రాక్ లేదు%ళా% అభివృద్ధి పేరుతో మోసం, వాకింగ్ ట్రాక్ పూర్తిగా ధ్వంసమై, ప్రజలకు వాడే పరిస్థితి లేదు. మంజూరైన నిధులు ఎక్కడా కనిపించకుండా, కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. అధికారుల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. చెరువు వద్ద అసాంఘిక కార్యకలాపాలు బీర్ బాటిళ్లతో నిండిపోయిన ప్రాంగణం. పర్యావరణ పరిరక్షణ అనే మాటలు మాటలుగానే మిగిలిపోయాయి. అభివృద్ధి లేకపోవడం ఒక్కటే కాదు, పార్క్ పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారాయి. ఎటు చూసినా బీర్ బాటిళ్లు, చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, చెరువు పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని శేర్లింగంపల్లి జనసేన పార్టీ, ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరిస్తోంది. ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ డివిజన్ జనరల్ సెక్రటరీ నిరంజన్ , చందా నగర్ డివిజన్ అధ్యక్షులు బి అరుణ్ కుమార్, చందా నగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఉలిసి శ్రీనివాస్ రావు, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు హరి నాయక్, రమా రాహుల్ వివిధ కో ఆర్డినేటర్ లు, నాయకులు, జన సైనికులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆ కార్యదర్శిని బదిలీతో సరిపెట్టిన ఉన్నత అధికారులు

మాడ్గుల ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం)మాడ్గుల మండల ఆర్కపల్లి పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రాజు గత సంవత్సర క్రితం గ్రామంలో ఒకే ఇంటిపై ఇద్దరి వద్ద ఇంటి పన్ను వసూలు చేసి వివాదంలొ చిక్కుకున్న కార్యదర్శి సత్యనారాయణ రాజు పై జిల్లా ఉన్నత అధికారులకు బాధితుడు ముకురోజు కృష్ణమాచారి గత నెల 24న ఫిర్యాదు చేయగా ఆ కార్యదర్శిని విధుల నుండి తొలగించవలసిన జిల్లా ఉన్నత అధికారులు 317 జీవో కింద నల్గొండ జిల్లాకు బదిలీ చేయడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు ఉన్నత అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు.ఇన్ని రోజులు ఆ కార్యదర్శికి గుర్తురాని 317 జీవో ఇప్పుడు గుర్తొచ్చి ఆ జీవో కింద బదిలీ చేయించుకోవడం వెనుక ఉన్నత అధికారుల మామూళ్ళ మత్తు దాగి ఉందని మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత




జిల్లా ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడ్డ కార్యదర్శిని విధుల నుండి తొలగించాలని మండల ప్రజలు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ఆదర్శ గ్రామం హాజిపల్లినీ సందర్శించిన డిల్లి వరల్డ్ స్కూల్ బృందం

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 25 ఫరూఖ్ నగర్ మండలం హాజీపల్లీ గ్రామాన్ని షాద్ నగర్ పట్టణంలోని డిల్లి వరల్డ్ స్కూల్ విద్యార్థులు సందర్శించారు. హాజిపల్లి గ్రామం అభివృద్ధి , ఫైబర్ నెట్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం, గ్రామంలో సీసి కెమెరాల ఎర్పాటు, పచ్చదనం, పరిశుభ్రత గురించి విద్యార్థులు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 150 మంది విద్యార్థులు గ్రామ పంచాయితీ కార్యాలయం, నర్సరీ అభివృద్ధి, పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో హాజిపల్లి గ్రామ మాజీ డిప్యూటి సర్పంచ్ సింగారం సుదర్శన్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి పై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో శ్రద్ధ వహిస్తూ పచ్చదనం పరిశుభ్రతపై ప్రభుత్వ సహకారం లభించేలా చేస్తున్నారని సుదర్శన్ తెలిపారు.,ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు..





# జిల్లా పంచాయతీ అధికారికి వినతి

మాడ్గుల ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం): గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారికి గ్రామపంచాయతీల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ షరీన్ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. పంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అందజేసిన వినతి పత్రంలో పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని,ప్రతి నెల ఒకటో తారీఖున పారిశుద్ధ కార్మికుల బ్యాంకు ఖాతాలో వేతనాలు జమ చేయాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు ఒంటి పూట పని నిర్వహించాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు రామచంద్రయ్య, పల్లేటి



జంగయ్య, బద్యా నాయక్, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీత భారతమ్మ ఈనెల 21న మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఆర్కపల్లి గ్రామానికి చెందిన ముకురోజు కృష్ణమాచారి మంగళవారం బాధిత కుటుంబాన్ని ఆసిరెడ్డిపల్లి గ్రామస్తులతో కలిసి పరామర్శించి వ్యక్తిగతంగా 5000 రూపాయలు బాధిత కుటుంబానికి ముకురోజు కృష్ణమాచారి అందజేసినట్టు మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, కిషన్ సింగ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి

గరిడేపల్లి ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం)గరిడేపల్లి గ్రామాలలో నర్సరీలను ఫీల్డ్ అసిస్టెంట్లు సక్రమంగా నిర్వహించాలని గరిడేపల్లి ఎంపీడీవో సరోజ కోరారు. మంగళవారం గరిడేపల్లి లో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీల పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నర్సరీలలో ప్రజలకు అవసరమైన మొక్కలను ఇప్పటినుండే పెంచుతున్నట్టు తెలిపారు. నర్సరీలను ఉపాధి సిబ్బంది సక్రమంగా నిర్వహించాలన్నారు. వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కలను పెంచాలన్నారు ఎప్పటికప్పుడు కలుపులు తీస్తూ నీటిని అందించాలన్నారునర్సరీలను పరిశు



భ్రంగా ఉంచాలన్నారు గరిడేపల్లి గ్రామపంచాయతీ నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఏపీవో రాయి కింది సురేష్ ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత వాచర్ కానుగు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ రాష్ట్ర ప్లేయర్ సంకిబుడ్డిఅనిల్ యాదవ్ ఘనంగా సన్మానం

**- కల్లూరు గ్రామ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల ఫిబ్రవరి, 25 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంకల్లూరు గ్రామం నుండి తెలంగాణా రాష్ట్రం తరపున,71%ర్% జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆడి,తిరిగి ఈరోజు మన కల్లూరు గ్రామానికి విచ్చేసిన సంకబుడ్డి అనిల్ యాదవ్ కి,మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో ఘన స్వాగతంలి పలికిన కల్లూరు యువత అక్కడే ఘనంగా సత్కరించి



అభినందించిన కల్లూరు గ్రామ యువత, భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉంటూ,కల్లూరు గ్రామాన్ని అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్ళాలని, క్రీడారంగంలో దేశం గర్వించేలా నీ ప్రతిభను కనపర్చాలని,మనసారా కోరుకుంటూ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుడిగే సతీష్ కుమార్, చామకూరి వినోద్,చామకూరి పని కుమార్,అనంతు సతీష్,పుల్లెంల వీరస్వామి,బుడిగ వినయ్, కుక్కడపు మనోజ్,కటిగోల నవీన్, అనంతు వేణు, బత్తిని సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు క్వింటాకు 500/- బోనస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**- కిసాన్ మోర్చా మండలఅధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి.**

నేరేడుచర్ల ఫిబ్రవరి ,25 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల టౌన్ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి మంగళవారం సమావేశంలో మాట్లాడుతూ రైతన్నలు పండించిన పంటకు క్వింటాకు 500/- బోనస్ వస్తుందన్న ఆశతో వ్యవసాయ మార్కెట్ లో ఐకెపి కేంద్రాలకు అమ్మడం జరిగింది. కానీ మూడు నెలలు గడిచినా కూడా



ఇంత వరకు 500/- బోనస్ అన్నదాతలకు అందక ఇబ్బంది పడుతున్నారు. ఇంకా రైతులకి పూర్తి స్థాయిలో రుణమాఫీ అందక, రైతు భరోసా డబ్బులు వానాకాలం పంటకు ఇవ్వకపోగా ,యాసంగి పంటకు మూడు ఎకరాల లోపు కూడా అందరికీ అందక, రైతన్నలు ఇబ్బంది పడడం జరుగుతుంది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతన్నలకు న్యాయం జరిగేలా బోనస్ బకాయిలు విడుదల చేయగలరని డిమాండ్ చేయడం జరిగింది.

# ఎమ్మెల్సీ ఎలక్షన్స్ జరగబోయేపోలింగ్ సెంటర్లను పరిశీలించిన. సీఐ


హుజూర్ నగర్ ఫిబ్రవరి 25 నిజం చెపుతాం న్యూస్ ఎల్లుండి జరగబోయే ఉపాద్యాయ ఎమ్మెల్సీఎలక్షన్ ప్రశాంతంగా జరుగు నిమిత్తం హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్ లను పరిశీలించిన హుజూర్ నగర్ సీఐ.చరమంద రాజు హుజూర్ నగర్ పట్టణంలోని జెడ్పి గర్ల్స్ హై స్కూలుసెంటర్ నందు 185 మంది, గరిడేపల్లి గ్రామంలోని ఎంపీపీ ఎసస్కూల్ సెంటర్ నందు 94 మంది, నేరేడుచర్ల జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు 95 మంది, పాలకవీడ



జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూలునందు 22 మంది మరియు మట్టంపల్లి ఎం ఆర్ సిబిల్డింగ్ మీటింగ్ హాల్ నందు 34 మంది ఓటర్లు (మొత్తం 430 మంది) తమ ఓటు హక్కును కలిగి ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక్కో పోలింగ్ సెంటర్ నందు 6 గురు పోలీస్ సిబ్బందితో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేసినారు

# పార్వతీ పరమేశ్వరులపై నేరుగా సూర్యకిరణాలు

గరిడేపల్లి ఫిబ్రవరి 25(నిజం చెపుతాం) పార్వతీ పరమేశ్వరుల పై నేరుగా సూర్యకిరణాలు పడిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో మంగళవారం చోటుచేసుకుంది. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో శివరాత్రి ముందు రోజుల్లో లేదా శివరాత్రి రోజున సూర్యకిరణాలు గర్భగుడి లోని మూలవిరాట్లను తాకుతాయని శివాలయ అర్చకులు కొంపెల్లి కృష్ణశాస్త్రి తెలిపారు. సూర్యభగవానుడు గరిడేపల్లిలో కొలువైన శ్రీ పార్వతీ



పరమేశ్వరుల విగ్రహాల పై సూర్య కిరణాల రూపంలో స్వామివారి విగ్రహాన్ని తాకటం అద్భుత దృశ్యంగా భక్తులు చెబుతున్నారు. ఈ విశేషాన్ని పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు.

# చిలుకూరు (కాలవబడ్డు) శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు





కోదాడ చిలుకూరు న్యూస్ ఫిబ్రవరి 25, ( నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామ పరిధిలో కొన్ని శతాబ్దాలుగా కొలువైయున్న చిలుకూరు (కాలువ ఒడ్డు) శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో మాఘమాసం, ఫిబ్రవరి 25 వ తేదీ, 4 వ,మంగళవారం, ద్వాదశి , తదుపరి త్రయోదశి తిథి, ఉత్తరాషాఢ నక్షత్రం, సందర్భంగా మన చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో , ఉదయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కి, మరియు శ్రీ ఆంజనేయ స్వామి వారి కి కోదాడ వాస్తవ్యులు శ్రీ వెంపటి రామారావు మీనా దంపతులు, వారి కుమార్తె ప్రత్యూష, ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు..భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం తో సకల శు భాలు కలగాలని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ శ్రీరామ నామం పలుకుతూ , ఉదయం స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు పూజలు,తమలపాకులు తో ఆకు పూజలు నిర్వహించారు. ఆలయం అర్చకులు స్వామి వారి దివ్య ఆశీస్సులు తో భక్తులు అందరికీ సకల శుభాలు కలగాలని ఆశీర్వదించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం ఆలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి అన్నప్రసాదాన్ని దాతలు సహకారం తో కోదాడ వాస్తవ్యులు శ్రీ వెంపటి . రామారావు మీనా దంపతులు, వారి కుమార్తె ప్రత్యూష, కుటుంబ సభ్యులు అన్నదానం కొరకు సహకారం అందించారు. ఏర్పాటు చేశారు. ఆలయం అర్చకులు వారికి స్వామి వారి దివ్య ఆశీస్సులు తో, శేష వస్త్రం తో సన్మానం చేసారు.ఆలయం ఛైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య, సమ్మిరెడ్డి, వీరభద్రం, శ్రీనివాసరావు, లక్ష్మీ, రోజా భవాని, మంగమ్మ, సుజాత పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు..





**- శివనామ స్వరంతో మారుమోగనున్న దేవాలయాలు.**

నేరేడుచర్ల ఫిబ్రవరి 25 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలో మహా శివరాత్రికి ముస్తాబైన శివాలయ దేవాలయాలు నేరేడుచర్ల మండలంలో దిర్శించర్ల శివాలయం , సోమప్ప భృగమాలిక సోమేశ్వర దేవాలయం నేరేడుచర్ల పట్టణంలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానం నేరేడుచర్ల యందు మహాశివరాత్రి ది.26/2/2025 బుధవారం రోజు శివరాత్రి సందర్భంగా నేరేడుచర్ల మండల పట్టణం శివాలయంలో, సోమప్ప భృగ మాలిక సోమేశ్వర, దిర్శించర్ల శివాలయంలో మహాశివరాత్రి రోజున ప్రత్యేకపూజా కార్యక్రమాలు అభిషేకాలు ఉదయం 5 గంటల నుంచి నిర్వహించబడును భక్తులు మహిళలు పూజా కార్యక్రమాలు హాజరుకావాలని పూజా కార్యక్రమాలుఅత్యంత వైభవంగానిర్వహించబడతాయని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. మా శివరాత్రి పర్వదినం రోజున రాత్రి 10:30 నిమిషాలకు అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి కళ్యాణమహోత్సవం జరుగును. ఈ మహా శివరాత్రి పూజా కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించాలని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరుచున్నాము కళ్యాణాన్ని కూర్చునే భక్తులు ఆలయ పూజారులకు కమిటీ సభ్యులకు ముందుగా పేరు ఇవ్వాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .భక్తులందరూ మహాశివరాత్రి పర్వదినం ఘనంగా జరుపుకోవాలని భక్తులందరూ దేవాలయ పూజారుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమంలో పాల్గొనాలని కళ్యాణ కార్యక్రమంలో పాల్గొనాలని దేవాలయాల కమిటీ పాలకవర్గ సభ్యులు నేరేడుచర్ల అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర దేవాలయం,దిర్శించర్ల శివాలయంలో, బూర్గులతండా సోమప్ప భృగమాలిక సోమప్ప సోమేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు సమావేశంలోతెలిపారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



రిడేపల్లి ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని తుంబాయి గడ్డ ఎంపీపీ ఎస్ లో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం రోజు జరిగిన కార్యక్రమంలో డీఈవో, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. డీఈవోగా చాగంటి. వరుణ్ తేజ్, ఎంఈఓ గా సురోజు నిత్యశ్రీ, ప్రధానోపాధ్యాయురాలుగా ప్రధాని చైత్ర, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కే. లక్ష్మీనారాయణ, షేక్ జానీమియా, కె. నవ్య, జీ. విజయలక్ష్మి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురం శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 25 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం సందర్భంగా దేవాలయంలో అత్యధికంగా అన్నప్రాసనలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అధ్యాపకులను కలిసిన డిసిసి అధ్యక్షులు



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్ ఫిబ్రవరి 25(నిజం చెపుతాం ).కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ నిర్మల్ సోఫీనగర్ లోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయులను కలిసి ఓటు ని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జిషాన్ అలీ ,కొట్టే శేఖర్ ,గాజుల రవి కుమార్,ప్రశాంత్ ,మనోజ్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్సి ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్న అల్లూరి కృష్ణవేణి




నిర్మల్ జిల్లా,బ్యూరో న్యూస్ ఫిబ్రవరి 25 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోని నిర్మల్ నియోజక వర్గంలో, ముదోల్ నియోజక వర్గంలోని ప్రైవేట్ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించమని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి అల్లూరి కృష్ణవేణి మరియు ముదోల్ నాయకులు మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు వాసవి, లక్ష్మి, రేఖ ఇతర నాయకులు , కార్యకర్తలు పట్టభద్రులను కోరినారు.

## పదవ తరగతి విద్యార్తర్థులకు పరీక్షల పై అవగాహన కల్పించిన యం.పి.డి.ఒ



నిర్మల్ జిల్లా,స్టాఫ్ రిపోర్టర్,ఫిబ్రవరి25(నిజం చెపుతాం)లక్ష్మణచందా మండలం లోని పీచరా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులకు యం.పి.డి.ఒ రాధా రాథోడ్ మార్చి నెల 21న ప్రారంభమయే పదవ తరగతి పరీక్షలపై అవగాహనా కలిల్పించడం జరిగింది. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా,మానసిన ఉల్లాసంతో, ప్రశాంతంగా పరీక్షలు వ్రాసి, అధిక ఉత్తిర్ణతతో పాస్ అవ్వాలని ఆమె పేర్కొన్నారు. అలాగే పాఠశాలలోని మధ్యాహ్నభోజనశాలను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో యం.పి.డి.ఒ తో పాటు

## రాష్ట్రస్థాయిలో కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచిన జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల విద్యార్థి




అశ్వారావుపేట, ఫిబ్రవరి-25,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట లో గల జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలకు చెందిన కే అశోక్ కుమార్ రాష్ట్ర కబడ్డీ క్రీడలో ఎంపిక కావడం జరిగింది. జి అశోక్ కుమార్ అశ్వరావుపేట లో గల జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఎంపిక కాబడిన ప్రశంసా పత్రాన్ని జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాణి చేతుల మీదుగా అశోక్ కుమార్ కి అందజేశారు. ప్రిన్సిపాల్ రేణుక రాణి మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన అశోక్ కుమార్ మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి వెళ్లడానికి ఎంతో కృషి చేశాడు. ఎంతో పేద కుటుంబంలో జన్మించిన అశోక్ కుమార్ క్రీడలపట్ల మరియు చదువు పట్ల అత్యంత ఆసక్తి కలిగి ఉంటాడు. మట్టిలో మాణిక్యం అన్నట్లుగా సాధారణ స్థాయి నుండి మ్యాట్ మీద ఆడే స్థాయికి ఎదిగినందుకు చాలా సంతోషం అన్నారు , కష్టపడే వ్యక్తిత్వం, ఆ వ్యక్తిత్వమే ఈరోజు రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యేలా చేసింది అందుకు మాకు మా సిబ్బందికి చాలా సంతోషకరం అన్నారు. అలాగే అశోక్ కుమార్ కు ఉన్న ఆసక్తిని గమనించి క్రీడలకు సంబంధించిన నియమ నిబంధనల విషయంలో గానీ ఆడే విధానంలో లోటుపాట్లను చక్కగా వివరిస్తూ మా పాఠశాల పీఈటి వసంత్ కూడా తన వంతు పాత్ర పోషించారు అన్నారు.

## భద్రాద్రి గ్రంథాలయమున కు ప్రముఖ దాతలు రెండు కూలర్ల వితరణ

భద్రాచలం ఫిబ్రవరి 25 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం తాతగుడి సెంటర్లో ఉన్న శాఖా గ్రంథాలయం నకు భద్రాద్రి ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ ఐటీసీ కాంట్రాక్టర్ మరియు హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు గ్రిన్ భద్రాద్రి వారు విద్యార్థులు , స్థానికులు లైబ్రరీ లో ప్రశాంతంగా గ్రంథ పఠన చేయుటకు మరియు వేసవి నీ దృష్టి లో ఉంచుకొని చల్లదనం కోసం రెండు కూలర్స్ చెరో ఒకటి వితరణ చేయటం జరిగినది. ఈ సందర్భ%శీ%గా గ్రంథ పాలకులు జాని మాట్లాడుతూ గ్రంథాలయం నకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివి అడిగిన వెంటనే స్పందించిన పాకల దుర్గాప్రసాద్ కి గోళ్ల భూపతి రావు కి ధన్యవాదాలు తెలిపారు. వీరు చేస్తున్నా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని భద్రాద్రి వాసుల తరుపున విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో దాతలు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ తనవంతుగా సేవా కార్యక్రమాలు చేయటం లో వున్న ఆనందం మరే ఇతర వాటిలో ఉండదని, పేదలను అనారోగ్యాలను మరియు నిరాశ్రయులను ఆదరించటం మా భాద్యతగా నిర్వ హిస్తున్నామని భవిష్యత్తు లో ఇంకా ఈ గ్రంథాలయానికి కా వలసిన సహయ సహకారాలు అందిస్తామని తెలియచేశారు. ఈ సమావేశానికి కృష్ణార్జున రావు, భూషణ్ రావు,కడాలి నాగరాజు, నాగేంద్ర ప్రసాద్, బిర్రు సుధాకర్( దుర్గా స్వీట్స్), విజయ గోపాల్ మరియు పుర ప్రముఖులు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్ నీ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట,ఫిబ్రవరి-25,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లో దమ్మపేట మండలం లోగల దిబ్బగూడెంలో నిర్వహిస్తున్న దిబ్బగూడెం గ్రామ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై టోర్నమెంట్ నీ ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు.ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ టోర్నమెంట్ నిర్వహించుకోవాలని.క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించి క్రీడాకారుల మధ్య స్నేహ బంధాన్ని పెంపొందిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్, అంకత ఉమా మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ కునుసొత్తు చిట్టి బాబు,మహిళా నాయకురాలు యట్ల వెంకమ్మ,నలుపు నాగేంద్ర, కె బాలాజీ,తదితరులు ఉన్నారు.

## ఘనంగాబంధు శారద4వ వర్ధంతి



భద్రాచలం ఫిబ్రవరి 25 ( నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు సతీమణి బంధు శారద నాలుగవ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా బందు శారద చిత్రపటానికి అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు .జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవీఎస్ఎస్ నారాయణ. డివిజన్ ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ . డి కృష్ణమూర్తి ఆంజనేయ శాస్త్రి .ఎస్ రాజబాబు .సుబ్బయ్య చౌదరి. వి రాంబాబు.పంపనసత్యనారాయణ .పరిటాల సుబ్బారావు. నాళం సత్యనారాయణ .దుర్గాప్రసాద్ తదితరులు పూలదండలు వేసి పూలుచల్లిఘనంగానివాళులర్పించారు.అత్యధిక సంఖ్యలో హాజరైన పెన్షనర్స్ నాయకులు గొర్స మురళీకృష్ణ.బి రాజు చుక్క రాంబాబు. వీరభద్రరావు. అక్కయ్య తదితరులు పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో శారద నాలుగవ వర్ధంతి సందర్భంగా 150 మంది వృద్ధులకు. వికలాంగులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శారద భర్త బంధు వెంకటేశ్వరరావు. కుమారుడు బంధు కిరణ్ కుమార్ కోడలు అనిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రామిక జనావళిపై ప్రపంచవ్యాప్తంగా దౌర్జన్యం

ప్రస్తుతం మలిదశలో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక ప్రజానీకం మీద జరుగుతున్న దౌర్జన్యాలు పెట్టుబడిదారీ వ్యవస్థ తొలిదశ నాటి దౌర్జన్యాలను తలపిస్తున్నాయి. ఈ దౌర్జన్యం కేవలం మూడవ ప్రపంచ దేశాల శ్రామికుల మీద మాత్రమే కాక, సంపన్న పశ్చిమ దేశాలలో సైతం సాగుతోంది. ఈ దౌర్జన్యం మూడు స్థాయిలలో–ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక స్థాయిలలో–ఉంది.ఆర్థికంగా సాగుతున్న దౌర్జన్యం గురించి ఎక్కువగానే చర్చిస్తున్నాం. ద్రవ్యోల్బణం వేగంగా పెరిగిపోవడం, నిరుద్యోగం చాలా ఎక్కువ స్థాయికి చేరుకోవడం ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థను బలంగా పీడిస్తున్నాయి. ప్రత్యేకించి అమెరికాలోని బడా పెట్టుబడిదారీ వర్గం ఎవరికి వారుగా తమ లాభాల వాటాలను పెంచుకోడానికి పూనుకోవడంతో మొదలై, తర్వాత యావత్ పెట్టుబడిదారీ ప్రపంచానికీ ఆ ధోరణి విస్తరించినందువలన దాని పర్యవసానంగా ద్రవ్యోల్బణం మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ఆవరించింది. ( ఈ క్రమాన్ని నేను మరో వ్యాసంలో తర్వాత వివరిస్తాను) ద్రవ్యోల్బణం కారణంగా నిరుద్యోగం పెరిగింది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ఉద్యోగాలమీద వేటు వేయడానికి పూనుకున్నాయి. దాని వలన కూడా నిరుద్యోగం మరింత పెరిగిపోతోంది. నిరుద్యోగం పెరిగితే, అప్పుడు పెరిగే ధరలకు అనుగుణంగా తమ వేతనాలను పెంచమని పోరాడేందుకు కార్మికులవద్ద శక్తి ఉండదని, వేతనాలపై చేయవలసిన ఖర్చు తగ్గిపోతే ద్రవ్యోల్బణం దానికదే అదుపులోకి వస్తుందన్నదే ప్రభుత్వాల ఆశ.బ్రిటన్ లో పారిశ్రామిక విప్లవంగా అభివర్ణించే తొలిదశలోని పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదరికం బాగా పెరిగిపోవడం ఒక ప్రధాన లక్షణంగా ఉందని ఎరిక్ హాబ్స్‌బామ్ వంటి ప్రముఖ చరిత్రకారులు వివరించారు. అదే మాదిరిగా మలిదశలో కూడా శ్రామిక ప్రజానీకపు పేదరికస్థాయి తీవ్రమౌతోంది. 1968 నాటి వేతనాల స్థాయితో పోల్చితే అంతకన్నా 2011లోని అమెరికన్ కార్మికుల వేతనాల స్థాయి తక్కువగా ఉందని జోసెఫ్ స్టిగ్‌లిట్జ్ బలంగా వాదించారు. 2011తో పోల్చితే ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగా పెరిగిపోయింది. కాబట్టి ప్రస్తుత నిజ వేతనాల స్థాయి 2011 నాటికన్నా ఇంకా దిగజారిపోయిందని చెప్పవచ్చు. 1968తో పోల్చితే ఇప్పుడు అమెరికాలో నిరుద్యోగం ఇంకా ఎక్కువగా ఉంది. అందుచేత అప్పటికన్నా ఇప్పుడు అమెరికన్ కార్మికవర్గం మరింత పేదరికంలోకి దిగజారారని స్పష్టమవుతోంది. ఐతే, అధికారిక గణాంకాలు ఈ వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవు. నిరుద్యోగం తీవ్రగా పెరుగుతున్న కారణంగా ఉత్పత్తి ప్రక్రియలో కార్మికుల భాగస్వామ్యం తగ్గుతోందన్న వాస్తవాన్ని వారు లెక్కలోకి తీసుకోరు. అమెరికాలో ఉన్న మాదిరిగానే తక్కిన సంపన్న దేశాలలో కూడా శ్రామికవర్గం పరిస్థితి ఉంది. భారతదేశం, ఇతర మూడవ ప్రపంచదేశాలలో ప్రజానీకం పొందుతున్న పౌష్టికాహారస్థాయి పడిపోయిందని స్పష్టమైన ఆధారాలు వెల్లడిస్తున్నాయి. తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోవడం చూస్తున్నాం. మాంసాహార వినియోగంలో మార్పులు వచ్చినందునే ఇలా కనిపిస్తోందని అధికార వర్గాలు సమర్థించుకుంటున్నాయి. కాని, కోళ్ళు. పశువుల మేతకు వినియోగించే ఆహార ధాన్యాలను కూడా మానవ వినియోగం కిందనే లెక్క వేసి చూసినా, తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోయింది. ప్రస్తుతం మలిదశలో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక ప్రజానీకం మీద జరుగుతున్న దౌర్జన్యాలు పెట్టుబడిదారీ వ్యవస్థ తొలిదశ నాటి దౌర్జన్యాలను తలపిస్తున్నాయి. ఈ దౌర్జన్యం కేవలం మూడవ ప్రపంచ దేశాల శ్రామికుల మీద మాత్రమే కాక, సంపన్న పశ్చిమ దేశాలలో సైతం సాగుతోంది. ఈ దౌర్జన్యం మూడు స్థాయిలలో–ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక స్థాయిలలో–ఉంది.ఆర్థికంగా సాగుతున్న దౌర్జన్యం గురించి ఎక్కువగానే చర్చిస్తున్నాం. ద్రవ్యోల్బణం వేగంగా పెరిగిపోవడం, నిరుద్యోగం చాలా ఎక్కువ స్థాయికి చేరుకోవడం ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థను బలంగా పీడిస్తున్నాయి. ప్రత్యేకించి అమెరికాలోని బడా పెట్టుబడిదారీ వర్గం ఎవరికి వారుగా తమ లాభాల వాటాలను పెంచుకోడానికి పూనుకోవడంతో మొదలై, తర్వాత యావత్ పెట్టుబడిదారీ ప్రపంచానికీ ఆ ధోరణి విస్తరించినందువలన దాని పర్యవసానంగా ద్రవ్యోల్బణం మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ఆవరించింది. ( ఈ క్రమాన్ని నేను మరో వ్యాసంలో తర్వాత వివరిస్తాను) ద్రవ్యోల్బణం కారణంగా నిరుద్యోగం పెరిగింది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ఉద్యోగాలమీద వేటు వేయడానికి పూనుకున్నాయి. దాని వలన కూడా నిరుద్యోగం మరింత పెరిగిపోతోంది. నిరుద్యోగం పెరిగితే, అప్పుడు పెరిగే ధరలకు అనుగుణంగా తమ వేతనాలను పెంచమని పోరాడేందుకు కార్మికులవద్ద శక్తి ఉండదని, వేతనాలపై చేయవలసిన ఖర్చు తగ్గిపోతే ద్రవ్యోల్బణం దానికదే అదుపులోకి వస్తుందన్నదే ప్రభుత్వాల ఆశ.బ్రిటన్ లో పారిశ్రామిక విప్లవంగా అభివర్ణించే తొలిదశలోని పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదరికం బాగా పెరిగిపోవడం ఒక ప్రధాన లక్షణంగా ఉందని ఎరిక్ హాబ్స్‌బామ్ వంటి ప్రముఖ చరిత్రకారులు వివరించారు. అదే మాదిరిగా మలిదశలో కూడా శ్రామిక ప్రజానీకపు పేదరికస్థాయి తీవ్రమౌతోంది. 1968 నాటి వేతనాల స్థాయితో పోల్చితే అంతకన్నా 2011లోని అమెరికన్ కార్మికుల వేతనాల స్థాయి తక్కువగా ఉందని జోసెఫ్ స్టిగ్‌లిట్జ్ బలంగా వాదించారు. 2011తో పోల్చితే

# తుని కాకు సమస్యపై అశ్వారావుపేట మండల తహశీల్దార్ గారికి, ఫారెస్ట్ అధికారికి వినతి పత్రం

### - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం

అశ్వరావుపేట, ఫిబ్రవరి -25 (నిజం చెపూతాం)రాష్ట్రంలో అటవీ ప్రాంతాల అంతట తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, ముఖ్యంగా తునికాకు యూనిట్లను వేలంపాటలు నిర్వహించడం. లేదా ప్రభుత్వమే సేకరించడం గాని, తునికాకు సీజన్ ప్రారంభించాలని ముఖ్యంగా తునికాకు మోడెం నరికించే పనులు విస్తృతంగా చేపట్టాలని, తద్వారా ఆదివాసీలకు, ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని, 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని, గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో మంచినీరు, వైద్య సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో జరిగే పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా నిలువ గోదాములు నిర్మించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున అశ్వారావుపేట ఫారెస్ట్ కార్యాలయం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతున్న సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ ఈ సంవత్సరం అనగా 2025 వేసవికాలంలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసులకు, ఇతర పేదలకు ఉపాధిని కల్పించటానికి మంచి అవకాశం ఉన్నదని, తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన అటవీ ఆదాయ వనరని, దీని కోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి కూడా అవసరం ఉండదని అన్నారు.తునికాకు యూనట్లను వేలం పాటలు నిర్వహించి గాని, ప్రభుత్వం నిర్వహించడం ద్వారా గాని, మోడం నరికించే పనులు చేపడితే ఉత్పత్తి విస్తృతంగా వస్తుందని,ఆకు వేపుగా పెరుగుతుందని వారన్నారు. ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు చేతినిండా పని లభిస్తుందని,ఆదాయం వస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వాలుగా చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఈ కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఈ పని భారమైనది కాదని,ఈ పనులు చేయడం ద్వారా ఏజెన్సీలో లక్షలాది మందికి ఉపాధి లభించడమే కాకుండా, బయట ప్రాంతాల్లో ఉన్న లక్షలాది బీడీ వర్కర్స్ కూడా ఉపాధిని దొరుకుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత వనరులను వినియోగించుకొని ఈ ప్రాంతంలోనే ప్రభుత్వమే స్వయంగా బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దాని అనుబంధంగా నిలువ గోదాములు ఏర్పాటు చేసి, లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ





కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు గోకినెపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ - అశ్వారావుపేట 7 వ మహా సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా, ఎక్స్ ట్రె

అశ్వారావుపేట,ఫిబ్రవరి-25,(నిజం చెపూతాం) అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న ప్రెస్ క్లబ్ - అశ్వారావుపేట 7వ మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో గౌరవ. ముఖ్య అతిథులుగా అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాజీ ట్రైకర్ చైర్మన్ ఎక్స్ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వారికి మరియు కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.మెచ్చా నాగేశ్వరావు గారిని తాటి వెంకటేశ్వర్లు గారిని శాలువాతో సత్కరించిన క్లబ్ సభ్యులు.ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాష్ రావు,నియోజకవర్గ నాయకులు దారా యుగంధర్,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, మోహన్ రెడ్డి, తాడేపల్లి రవి,టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి శ్రీను,సాయి,తదితరులు ఉన్నారు.




# వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం మరియు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీ లో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో అసంబ్లీ చేయు విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం మరియు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం, పారవేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియను వేస్ట్ మేనేజ్మెంట్ అంటారని తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు అని తెలిపారు. వంటశాలలోని వ్యర్థాలనుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు.కంపోస్ట్ పిట్ లను ఉపయోగించడం వలన పర్యావరణానికి, మొక్కల పెరుగుదలకు, నేల సారవంతానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. అదేవిధంగా మట్టి ద్వారా ఇటుకల తయారీ ప్రాధాన్యత మరియు తయారీ గురించి విద్యార్థులకు కలెక్టర్ వివరించారు. పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు మరియు కూరగాయ మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జన్మదినం జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు మరియు పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులకు సంబంధించి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైధిలి, పాఠశాల మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సనాతనం చాటున బిజెపి చొరబాటు

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో ప్రధాని మోడీ ముచ్చట్లను దేశమంతా చూసింది. పవన్ విలాసంగా వినోదంగా స్పందించగా చంద్రబాబు వినమ్రంగా ప్రత్యేక గౌరవంతో ప్రతిస్పందించడం కూడా కనిపించింది. ఈ ఘట్టానికి ముందు పవన్ మూడు అడుగులు గుర్తు చేసుకోవాలి. దక్షిణాది తీర్థయాత్ర, మహాకుంభలో స్నానం–బిజెపి వ్యతిరేక నేతలపై దాడి, వెంటనే ఢిల్లీలో ప్రత్యక్షం కావడం ఒక వరుసలోవే. ఆ వేదికపై మోడీ ఆయనను అడిగిన ప్రశ్న కూడా మతానికి యాత్రలకు సంబంధించిందే. అచ్చంగా ఇలాగే మోడీ కూడా కేదారనాథ్ గుహలోనో అమరనాథ్‌లోనో ప్రత్యక్షం కావడం, ఢిల్లీ ఎన్నికల రోజే కుంభమేళాలో స్నానం చేసిన దృశ్యాలు ఇక్కడ గుర్తు చేసుకోవాలి. హిమాలయాలకు వెళతావా అని ప్రధాని అడగడం నిజానికి వెళ్లమని చెప్పడమే కావచ్చు. ఆ విధంగా చూస్తే ఇది కేవలం ఆంధ్రప్రదేశ్‌కే మాత్రమే పరిమితమైన సమస్య కాదు.కాస్త వెనక్కు వెళితే తిరుపతి లడ్డూ సమస్యపై ప్రాయశ్చిత్త దీక్ష, తొక్కిసలాట ఘటనపై క్షమాపణలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన రాజకీయాల ప్రతినిధిగా ముందుకు రావడమేగాక ప్రభుత్వ పరంగా తన మాట ప్రత్యేకంగా వినిపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లతో సహా మిగిలిన వారు వ్యవహరించిన, మాట్లాడిన తీరుకు ఇది కొంత భిన్నం (తాజాగా శ్రీవారి ఆలయంలోనే ఉద్యోగిని దుర్భాషలాడిన కర్ణాటక బిజెపికి చెందిన టిటిడి సభ్యుడిపై మాత్రం ఇంకా స్పందించలేదు). చంద్రబాబు అనుభవంపై అపార గౌరవం ప్రకటిస్తూనే తన స్వంత ముద్ర కోసం పవన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని టిడిపి నేతలు గట్టిగా చెబుతున్నారు. మూడు నాలుగు సందర్భాలలో హోంశాఖ పనితీరుపై వ్యాఖ్యానాలు, విసుర్లు సాగించడం కూడా యాదృచ్ఛికం కాదు. లోకేశ్ పాత్రపై పదేపదే చర్చ రావడం, ఆయన అనుయాయుల ప్రతిస్పందన కూడా ఇందులో భాగం కావచ్చు. ఆఖరుకు సీనియర్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా లోకేశ్ మా తదుపరి నాయకుడని ప్రకటించేశారు. టిడిపి నేతలు మా వల్ల మళ్లీ అధికారంలోకి వచ్చి మమ్మల్నే నిర్లక్ష్యం చేస్తున్నారని కొందరు జనసేన నాయకులు అంటుంటే మీ 11 శాతం ఓటింగుకు మించిన పదవులు, వనరులు, ఫోకస్ ఇచ్చామని టిడిపి వర్గాలు కొన్ని అదే స్థాయిలో సమాధానమిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ ప్రతి సందర్భంలోనూ మిగిలిన వారందరికీ అతీతుడుగా